తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 | సంచిక 333 | హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి | మంగళవారం 20-5-2025 | పేజీలు : 12 | వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656




# నాడు బేడీలు..
# నేడు వెలుగులు

- బీఆర్ఎస్ హయాంలో పోడు భూములివ్వమంటే దాడులు
- మేం భూములు పంచడమే కాక ఉచిత సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం
- కడుపు నిండా విషం ఉన్న వారికి సర్కారు చేసే మంచి కనిపించదు
- లబ్ధిదారులకు గుర్తుంటే చాలు.. సోషల్ మీడియా సన్నాసులు లెక్కేకాదు
- రూ.12,600 కోట్లతో 2.70 లక్షల మంది రైతులకు
- ఇందిర సౌర గిరి జలవికాసం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్ జిల్లా మాచారంలో జలవికాసం పథకం ప్రారంభం
- మంత్రులతో కలిసి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి సీఎం
- ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు.. పట్టువస్త్రాల సమర్పణ

**మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్, మే 19:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు బేడీలు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేడు అదే పోడు రైతులకు తాము భూములు పంచడమే కాకుండా.. ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇచ్చి పండ్లతోటలు పెంచే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం రూ.12,600 కోట్లతో ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారంలో ఈ ప?థకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. 27 మంది రైతుల పండ్ల తోటలకు ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్లను స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో 2.70 లక్షల మంది రైతులకు ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇదే కాకుండా అచ్చంపేట నియోజకవర్గంలో వచ్చే వంద రోజుల్లో విద్యుత్ మోటార్లను తొలగించి కేవలం సోలార్ ఆధారిత పంపు సెట్లు వందశాతం బిగించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే కొత్తగా వచ్చిన ఐఏఎసను డిప్యుటేషన్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఈ పథకం లబ్ధిదారుల్లో డిగ్రీ చదివిన వారిని రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు శిక్షణ ఇచ్చేందుకు పంపించాలని, వారికి గౌరవ వేతనం కూడా ఇవ్వాలని అన్నారు. సోలార్ పంపుసెట్లను రైతులు బిగించుకోవాలంటే వారికి సాగు కోసమే కాకుండా సోలార్ విద్యుత్ అదనపు ఉత్పత్తి ద్వారా నెలకు రూ.5 వేల వరకు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇందిర సౌర గిరి జలపథకాన్ని నల్లమల డిక్లరేషన్‌గా పేర్కొని.. ఈ పథకం కింద చేసే పనుల డిక్లరేషన్‌ను ఆవిష్కరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పి.. ఫాంహౌస్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేసుకొని క్వింటా రూ.4200కు విక్రయించారని సీఎం రేవంత్ అన్నారు. తాము మాత్రం సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రైతులు గత వానాకాలంలో 1.56 కోట్ల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 1.35 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని చెప్పారు. 16 నెలల కాలంలో వ్యవసాయానికి రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇందులో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. ఒకప్పుడువర్సిటీల్లో, కాలేజీల్లో విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్లు వేయాలని ధర్నాలు చేసేవారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాత్రం వరుస నోటిఫికేషన్లకు ప్రిపేర్ కావడం సాధ్యం కాదంటూ నోటిఫికేషన్లను వాయిదా వేయాలని ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్‌లో మరో లక్ష ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్స్ చార్జీలు 200 శాతం కాంగ్రెస్ ప్రభుత్వమే పెంచిందన్నారు.

# భారత్.. ధర్మసత్రం కాదు!

- ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో ఇబ్బందులు
- శరణార్థుల అంశంపై సుప్రీం వ్యాఖ్యలు
- ఆశ్రయం కోరిన శ్రీలంక జాతీయుడి పిటిషన్ తిరస్కరణ



**న్యూఢిల్లీ, మే 19:** భారత్‌లో ఆశ్రయం కోరుతూ ఓ శ్రీలంక జాతీయుడు వేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ధర్మశాల (ఉచిత సత్రం) కాదని, ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో దేశం ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంది. అసలు ఇక్కడ స్థిరపడేందుకు మీకేం హక్కు ఉందని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఎల్‌టీటీఈతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో 2015లో ఒక శ్రీలంక జాతీయుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. 2018లో ట్రయల్ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద అతన్ని దోషిగా తేల్చి, 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అయితే 2022లో అతను మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. అయితే శిక్ష పూర్తయిన వెంటనే దేశం విడిచి వెళ్లాలని స్పష్టం చేసింది. దీనిపై నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, తిరిగి తమ దేశానికి వెళ్తే తన ప్రాణాలకు ముప్పు అని వాదించాడు. అంతేగాక తన భార్య, పిల్లలు కూడా భారత్‌లోనే స్థిరపడ్డారని పేర్కొన్నాడు. దాదాపు మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, బహిష్కరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, తనకు ఇక్కడే ఆశ్రయం అవకాశం కల్పించాలని పిటిషనర్ అయిన శ్రీలంక తమిళుడు అభ్యర్థించాడు. పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ జరిపింది. 'ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శరణార్థులందరికీ భారత్ ఆశ్రయం ఇవ్వాలా? మేం ఇప్పటికే 140 కోట్ల మంది జనాభాతో ఇబ్బంది పడుతున్నాం. విదేశీ శరణార్థులను ఆశ్రయించేందుకు ఇదేమీ ధర్మశాల కాదు' అని జస్టిస్ దత్తా అన్నారు. రాజ్యాంగంలోని 19, 21 అధికరణలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషన్ తరఫు న్యాయవాది వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషనర్‌ను చట్టప్రకారమే కస్టడీలోకి తీసుకున్నారని, అతని నిర్బంధం ఆర్టికల్ 21ను ఉల్లంఘించ లేదని, అదేవిధంగా ఆర్టికల్ 19 అనేది భారత్ పౌరులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది.

## హైడ్రా ఉద్యోగాలకు పోటెత్తిన నిరుద్యోగులు

హైదరాబాద్ సిటీ/కేపీహెచ్‌బీ కాలనీ, మే 19 (ఆంధ్రజ్యోతి): హైడ్రాలో డ్రైవర్లుగా చేరేందుకు నిరుద్యోగులు పోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి చేరుకుని దరఖాస్తులతో బారులు తీరారు. గంటల తరబడి లైనులో నిరీక్షించి వాటిని అందజేశారు. సంస్థలోని విపత్తుల నిర్వహణ, ప్రభుత్వ ఆస్తుల పర్యవేక్షణ తదితర విభాగాల్లోని వాహనాలను నడిపేందుకు 200 మంది డ్రైవర్లు కావాలంటూ నోటిఫికేషన్ విడుదల అయింది. 2022-23లో కానిస్టేబుల్ పరీక్షలు రాసి.. తక్కువ మార్కులతో ఉద్యోగాలకు దూరమైన వారికి మాత్రమే అవకాశం ఇవ్వనున్నట్టు అందులో పేర్కొన్నారు. 19, 20 తేదీల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించగా.. సుమారు 850 మంది దరఖాస్తు చేశారని హైడ్రా వర్గాలు తెలిపాయి. రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ తుది ఫలితాల జాబితా ఆధారంగా.. అందులో పేర్లున్న వారి నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించారు.

# 3 రోజుల్లో 11 మంది పాక్ గూఢచారుల అరెస్ట్

పంజాబ్, హరియాణా, యూపీలో అదుపులోకి



న్యూఢిల్లీ, మే 19: పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత పాక్ గూఢచర్య కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై పోలీసులు దృష్టి సారించారు. దేశవ్యాప్తంగా అలాంటి వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. గడిచిన మూడు రోజుల్లోనే 11 మంది 'పాక్ గూఢచారుల'ను అరెస్ట్ చేశారు. భారతదేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో హరియాణాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాతోపాటు ఓ సెక్యూరిటీ గార్డు, యాప్ డెవలపర్, విద్యార్థులు, సామాన్యులు ఉన్నారు.
గజాలా, యమీన్: జ్యోతితో పాటు పంజాబ్‌లోని మలేర్‌కోట్లకు చెందిన 32 ఏళ్ల వితంతువు గజాలా, యమీన్ మహమ్మద్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. యమీన్ ఆర్థిక కార్యకలాపాలు, వీసా సంబంధిత అంశాల్లో పాక్ హైకమిషన్ మాజీ ఉద్యోగి డానిషతో కలిసి పనిచేసినట్లు పోలీసులు తెలిపారు.
తారిఫ్: నుహ్‌కే చెందిన తారిఫను కూడా పోలీసులు అరెస్టు చేశారు. పాకిస్థాన్ రాయబార కార్యాలయానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తనకు సిమ్ కార్డులు అందించినట్లు విచారణలో చెప్పాడన్నారు. అతను తరచుగా పాకిస్థాన్ వెళ్లేవాడు. నౌమాన్ ఇలాహీ: ఐఎసఐ ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతున్న నౌమాన్ ఇలాహీ(24)ని పానిపట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను యూపీకి చెందినవాడు. ఓ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడని, పాక్‌కు సున్నిత సమాచారాన్ని చేరవేస్తున్నాడని పోలీసులు తెలిపారు.

# కేసీఆర్‌ను విచారించాకే కాళేశ్వరం నివేదిక!

- విచారించకుండా అభియోగాలు మోపడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్న అభిప్రాయం
- కాళేశ్వరం విచారణలో కీలక మలుపు
- విచారణ గడువు 2 నెలలు పొడిగింపు



**హైదరాబాద్, మే 19:**
కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణాల్లో కీలక భూమిక పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశాకే... జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం ఈనెలాఖరున కమిషన్ గడువు ముగియనుంది. కేసీఆర్‌తో పాటు గత సర్కారులో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటలను విచారించకుండానే కమిషన్‌కు లభించిన పత్రాల ఆధారంగా వారి పాత్రను నిర్ధారిస్తూ నివేదికను వారం రోజుల్లోపు ఇవ్వాలని కమిషన్ యోచించింది. ఈనెల 22వ తేదీ తర్వాత నివేదిక ఇచ్చేయాలని కమిషన్ ఇదివరకే సంకేతాలిచ్చింది. కానీ ఆకస్మాత్తుగా కమిషన్ విచారణ గడువును జూలై 31 దాకా పొడిగిస్తూ సోమవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా జీవో జారీ చేశారు. కాగా ఒక వ్యక్తిపై అభియోగాలు నమోదు చేస్తున్నప్పుడు... ఆ అభియోగాలపై సదరు వ్యక్తి సంజాయిషీ చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వాలని సహజ న్యాయసూత్రాలు చెబుతున్నాయి. దాంతో ఆ న్యాయసూత్రాలను అనుసరించే కేసీఆర్‌ను విచారణకు పిలిచి, ఆయన అభిప్రాయాలు తీసుకున్నాకే ముందుకు వెళ్లాలని కమిషన్ యోచించినట్లు సమాచారం. ఆ మేరకు కేసీఆర్‌కు కమిషన్ సమన్లు పంపించే అవకాశాలున్నాయని, పంపాక వారం రోజుల్లోపు హాజరుకావాలని కమిషన్ కోరే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇక ఛత్తీసగఢ్ విద్యుత్తు కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లపై విచారణ జరిపిన జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్ కూడా కేసీఆర్‌కు సమన్లు పంపించి, 'మీ మీద ఫలానా వ్యక్తులు ఆరోపణలు చేశారు... వారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేయడానికి మీకు అవకాశం ఇస్తున్నాం' అంటూ ఆయన సమన్లు పంపించారు. అయితే విచారణ పూర్తికాకుండానే దోషిగా ప్రకటించేలా జస్టిస్ నర్సింహారెడ్డి ప్రకటనలు చేశారంటూ కేసీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దాంతో జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి వ్యవహారశైలిపై సుప్రీంకోర్టు అభ్యంతరాలు తెలిపి... ఆయన్ను విచారణ నుంచి తప్పించింది. ఈ క్రమంలో విద్యుత్తు విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మదన్ భీంరావు లోకూర్.. ఛత్తీసగఢ్ విద్యుత్తు కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ నిర్మాణాలపై కేసీఆర్ సమర్థన ఇస్తూ రాసిన లేఖనే ఆయన అభిప్రాయాలుగా పరిగణనలోకి తీసుకున్నారు.

# చెంచుబిడ్డల అరెస్టు.. సీఎం నిరంకుశత్వానికి నిదర్శనం

- తక్షణమే వారిని విడుదల చేయాలి
- కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజలు గుర్తిస్తున్నారు: హరీశ్‌రావు



హైదరాబాద్, మే 19 : నల్లమల బిడ్డనంటూ గొప్పలు చెప్పుకొనే సీఎం రేవంత్‌రెడ్డి.. తనను కలిసేందుకు వచ్చిన అమాయక చెంచుబిడ్డలను అరెస్టు చేయించడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించడమే ప్రజా పాలనా..? అంటూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రసంగంలో తమ పరిపాలన ప్రయోజనాలను ప్రజలు పదేపదే గుర్తుచేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నారన్నారు. హామీలు అమలు చేయడం లేదని కాంగ్రెస్ అసమర్థ పాలనను పదేపదే గుర్తుచేసుకుంటున్నది మాత్రం వాస్తవమని హరీశ్ ఎద్దేవా చేశారు. విద్యాభరోసా పేరిట రూ.5 లక్షల కార్డు కోసం విద్యార్థులు... 2 లక్షల ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, పింఛన్లు ఎప్పుడు పెంచుతారా? అని వయోవృద్ధులు, దివ్యాంగులు ఎదురు చూస్తు న్నారన్నారు. నాగర్‌కర్నూల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరేందుకు ప్రయత్నించిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదని, తమ సంక్షేమం కోసం ఐటీడీఏ పీవోగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడంలో తప్పేముందని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన చెంచు ప్రతినిధులను, అమ్రాబాద్ పోలీసుస్టేషన్లో నిర్బంధించిన చెంచు బిడ్డలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం 20-5-2025



# తెల్లాపూర్ మున్సిపాలిటీ ఏంఐజీ కమ్యూనిటీ హాల్‌లో వేసవి శిబిరం విజయవంతం

**శిక్షణ పూర్తి చేసిన వారిని అభినందించి సర్టిఫికేట్ బహుమతులు అందజేసిన "కాట దంపతులు"**





తెల్లాపూర్ మునిసిపాలిటీలోని ఏంఐజీ కమ్యూనిటీ హాల్ లో మాజీ కౌన్సిలర్ శ్రీమతి పావని రవీందర్ గారి ఆధ్వర్యంలో స్త్రీ శక్తి మహిళ చైతన్య సంఘం ద్వారా ఒక నెలపాటు మహిళలు మరియు పిల్లల కోసం వేసవి శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మెహందీ, మగ్గం వర్క్, స్పోకెన్ ఇంగ్లీష్, ఆఫీస్, జుంబా డాన్స్ మరియు యోగా వంటి అనేక ప్రయోజనకరమైన కోర్సులు అందించబడ్డాయి. అదేవిధంగా పిల్లల కోసం క్లాసికల్ మరియు వెస్టర్న్ డాన్స్, సంగీతం, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్, యోగా, ధ్యానం, నగల తయారీ, మట్టి పనులు, వినాయక విగ్రహాల తయారీ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వబడింది. ఇందులో ఒక ప్రత్యేక ఆకర్షణగా ఫ్యాషన్ షో కూడా నిర్వహించ బడింది, ఇందులో పాల్గొన్న పిల్లలు తమ ప్రతిభను సమర్థంగా ప్రదర్శించారు. ఒక నెలపాటు కొనసాగిన ఈ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు మరియు బహుమతులను అందజేసే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా గారు శిక్షణార్థులకు అభినందనలు తెలియజేసి, శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ, తమ నేర్పును భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.



# రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల విరాళం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం**





**పటాన్చెరు తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు మరోసారి తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోధారణ చేస్తున్నారు.

తాజాగా.. జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జీవి గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల భారీ విరాళం అందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పటాన్చెరు విద్యార్థులకు సువర్ణ అవకాశం..

**ఈ విద్యా సంవత్సరం నుండే పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు**

**పారిశ్రామికవాడకు అనుగుణంగా కోర్సులు..**

**ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు**

**గతి ఎన్నికల్లో హామీ ఇచ్చాం.. నేడు అమలు చేశాం..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల భవనంలో 2025- 2026విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం జీరో జారీ చేసింది అని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమితో పాటు అధ్యాపక పోస్టులు, కోర్సులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగంలో 60 సీట్లు చొప్పున 180 సీట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాలకు. %ూ×జుజు% గుర్తింపుతో పాటు %ాదీజు% అఫ్లియేషన్ రావడం జరిగిందని తెలిపారు. 35 రెగ్యులర్ పోస్టులు..52 ఔట్సోర్సింగ్ పోస్టులు మంజూరయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో చదివిన విద్యార్థులకు స్థానిక పారిశ్రామిక వాడలోని జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ.ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పాక్‌తో లింక్స్.. ఇప్పటివరకు 8 మంది అరెస్ట్



పాక్తో సంబంధాలున్నవారు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. ఇప్పటివరకు పోలీసులు 8 మందిని అరెస్ట్ చేశారు. హరియాణాలో నలుగురు, పంజాబ్లో ముగ్గురు, %ఖూ%లో ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిలో యూట్యూబర్ జ్యోతి, విద్యార్థి దేవేందర్ సింగ్, సెక్యూరిటీ గార్డ్ నౌమన్ ఇలాహీ, వ్యాపారి షహజాద్, ముర్తాజా అలీ, అర్మాన్, గజాలా, యామిన్ ఉన్నారు. వీరంతా పాక్ %×ూ×%కి సాయం చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## జ్యోతి మల్హోత్రా దేశ ద్రోహానికి మరో ఆధారం!




పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఢిల్లీలోని పాక్ హైకమిషన్ కార్యాలయానికి ఓ వ్యక్తి కేక్ తీసుకొచ్చిన ఘటన గుర్తుందా? పాక్ ఐఎస్ఐతో కలిసి పనిచేస్తున్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతి మల్హోత్రా అదే వ్యక్తితో కలిసి దిగిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. భారత్ పర్సోనా నాన్-గ్రేటా కింద బహిష్కరించింది కూడా అతడినే. దీంతో జ్యోతి కచ్చితంగా పాక్ వర్గాలతో కలిసి పనిచేసిందనడానికి ఇదే ఆధారమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## గాజా మొత్తం అధీనంలోకి తీసుకుంటాం: ఇజ్రాయెల్



గాజా భూభాగం మొత్తాన్ని తమ అధీనంలోకి తీసుకోనున్నట్లు ఇజ్రాయెల్ %ూవీ% నెతన్యాహూ ప్రకటించారు. 'గాజాలో కరవు వస్తే మిత్రదేశాలు కూడా ఊరుకోవు. అందుకే కొద్ది మొత్తంలో ఆహారాన్ని అనుమతిస్తాం. ప్రస్తుతం పోరాటం తీవ్రంగా జరుగుతోంది. దీన్ని ఆపే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు. గాజాకి అంతర్జాతీయ సహాయాన్ని ఇజ్రాయెల్ అడ్డుకుం టోందని, అక్కడ తీవ్ర కరవు వచ్చే ప్రమాదం ఉందని %ఖచీ% సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.


## కాళేశ్వరం విచారణ కమిషన్ గడువు పెంపు



కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేస్తున్న కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. గడువును మరో 2 నెలలపాటు (జులై ఆఖరు వరకు) పెంచుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు సంబంధించిన లోపాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గత ఏడాది నుంచి విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే.

## చెవి దిద్దులు తీసుకొని న్యాయం చేయండి: యువతి ఆవేదన

ఇంటి స్థలం విషయమై తనకు న్యాయం చేయాలని ఓ యువతి ఆవేదన వ్యక్తం చేసిన ఘటన కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్లో జరిగింది. అనాథనైన తనకు తలకటూరులో ఇంటి స్థలానికి అనుమతి ఉన్నా కొందరు నాయకులు అడ్డంకులు కలిగిస్తున్నారని వాపోయారు. ఈ క్రమంలో తన చెవి దిద్దులు తీసి టేబుల్పై ఉంచి న్యాయం చేయాలని వేడుకున్నారు. కోర్టు తీర్పు ఉన్నా తనకు న్యాయం జరగడం లేదని కన్నీరు పెట్టారు.



# మే 8న అమృత్‌సర్‌పై పాక్ దాడి

**స్వర్ణ దేవాలయాన్ని కాపాడిన భారత వాయు రక్షణ వ్యవస్థ**

**మే 8న అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంపై పాక్ దాడికి యత్నం**

**భారత దాడులకు ప్రతీకారంగానే పాక్ చర్య అని ఆర్మీ వెల్లడి**

**ముందుగానే ఊహించి స్వర్ణ దేవాలయానికి అదనపు భద్రత**

**ఆకాశ్, ఎల్-70 గన్లతో పాక్ కుట్రను భగ్నం చేసిన సైన్యం**

**"ఆపరేషన్ సిందూర్" ద్వారా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులు**

మే 8న పంజాబ్‌లోని అమృత్‌సర్‌పై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడికి తెగబడింది. ఈ దాడిలో ప్రధాన లక్ష్యం పవిత్ర స్వర్ణ దేవాలయం కాగా, భారత వాయు రక్షణ దళాలు అత్యంత సమర్థవంతంగా ఈ కుట్రను భగ్నం చేసి ఆలయానికి రక్షణ కల్పించాయి. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ జరిపిన దాడులకు ప్రతీకారంగానే పాకిస్థాన్ ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.భారత సైన్యంలోని 15వ ఇన్ఫాంట్రీ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీఓసీ) మేజర్ జనరల్ కార్తీక్ సి శేషాద్రి సోమవారం ఈ వివరాలను వెల్లడించారు. స్వర్ణ దేవాలయం లక్ష్యంగా వచ్చిన అన్ని డ్రోన్లు, క్షిపణులను ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్లు విజయవంతంగా కూల్చివేశారని ఆయన తెలిపారు. "పాకిస్థాన్ సైన్యానికి చట్టబద్ధమైన లక్ష్యాలు ఏవీ లేవని మాకు తెలుసు. అందుకే వారు భారత సైనిక స్థావరాలు, మతపరమైన ప్రదేశాలతో సహా పౌర లక్ష్యాలపై దాడి చేస్తారని ముందే ఊహించాం. వీటిలో స్వర్ణ దేవాలయం అత్యంత ప్రధానమైనదిగా గుర్తించి, ఆలయానికి సంపూర్ణ వాయు రక్షణ కల్పించేందుకు ఆధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను అదనంగా మోహరించాం" అని మేజర్ జనరల్ వివరించారు. మే 8న పాకిస్థాన్ మానవరహిత వైమానిక ఆయుధాలు, ప్రధానంగా డ్రోన్లు మరియు సుదూర శ్రేణి క్షిపణులతో భారీ వైమానిక దాడికి పాల్పడిందని ఆయన పేర్కొన్నారు. "దీనిని ముందే ఊహించి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాము. మా ధైర్యవంతులైన, అప్రమత్తమైన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్లు పాకిస్థాన్ సైన్యం




యొక్క దుష్ట పన్నాగాన్ని అడ్డుకుని, స్వర్ణ దేవాలయంపైకి వచ్చిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు. తద్వారా మా పవిత్ర స్వర్ణ దేవాలయానికి చిన్న గీత కూడా పడకుండా కాపాడాము" అని ఆయన వివరించారు. పాకిస్థానీ క్షిపణి, డ్రోన్ దాడుల నుంచి పంజాబ్‌లోని అమృత్‌సర్‌తో పాటు ఇతర నగరాలను ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, ఎల్-70 ఎయిర్ డిఫెన్స్ గన్‌లతో సహా భారతీయ వాయు రక్షణ వ్యవస్థలు ఎలా కాపాడాయో సోమవారం సైన్యం ఒక ప్రదర్శన ద్వారా వివరించింది.

# హైదర్‌నగర్ డైమండ్ ఎస్టేట్ వివాదం సుఖాంతం..

**- 79 మందికి హైడ్రా ద్వారా న్యాయం!**

**- హైదర్‌నగర్ డైమండ్ ఎస్టేట్ కబ్జాకు హైడ్రా చరమగీతం - ప్లాట్ల యజమానులకు దక్కిన ఊరట**

**- గతేడాది సెప్టెంబర్‌లో బాధితులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు - కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన కబ్జాదారులు**

**- ప్రజావాణిలో ఫిర్యాదుతో రంగంలోకి హైడ్రా - భారీ బందోబస్తుతో అక్రమ కట్టడాల కూల్చివేత**




కూకట్‌పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌లో ఏళ్లుగా కొనసాగుతున్న భూ వివాదానికి తెరపడింది. కబ్జాదారుల చెరలో చిక్కుకున్న ఈ లేఅవుట్‌ను హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అథారిటీ (హైడ్రా) అధికారులు విడిపించి, 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు న్యాయం చేకూర్చారు. హైకోర్టు తీర్పు వెలువడినప్పటికీ స్థలాన్ని ఖాళీ చేయని కబ్జాదారుల నుంచి బాధితులకు విముక్తి లభించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నంబర్ 145లో సుమారు 9 ఎకరాల 27 గుంటల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ పేరుతో ఒక లేఅవుట్ ఉంది. 2000వ సంవత్సరంలో 79 మంది మధ్యతరగతి ప్రజలు తమ భవిష్యత్ అవసరాల నిమిత్తం ఇందులో ప్లాట్లను కొనుగోలు చేశారు. అయితే, కొంతకాలం తర్వాత శివ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి, మరికొందరితో కలిసి ఈ స్థలం తమదేనంటూ ఆక్రమణకు పాల్పడ్డాడు. అంతేకాకుండా, అసలు యజమానులు తమ ప్లాట్ల వద్దకు రాకుండా అడ్డుకోవడమే కాకుండా, న్యాయస్థానం నుంచి స్టే కూడా పొందాడు.

**న్యాయపోరాటం.. హైడ్రా జోక్యం**

తీవ్ర ఆందోళనకు గురైన ప్లాట్ల యజమానులు న్యాయపోరాటానికి సిద్ధపడ్డారు. సుదీర్ఘ విచారణ అనంతరం, గత సంవత్సరం సెప్టెంబర్‌లో హైకోర్టు ఈ స్థలాలు 79 మంది బాధితులకే చెందుతాయని స్పష్టమైన తీర్పునిచ్చింది. న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పు చెప్పడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నప్పటికీ, కబ్జాదారులు మాత్రం స్థలాన్ని ఖాళీ చేసేందుకు ససేమిరా అన్నారు. యజమా నులను లేఅవుట్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకుంటూనే వచ్చారు. దిక్కుతోచని స్థితిలో బాధితులంతా కలిసి ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రా అధికారులను ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా బృందాలు డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌కు చేరుకున్నాయి. అక్కడ కబ్జాదారులు నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి, స్థలాన్ని స్వాధీనం చేసుకుని, అసలు యజమానులకు అప్పగించాయి.ఈ పరిణామంతో ప్లాట్ల యజమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తమకు న్యాయం చేసిన హైడ్రా అధికారులకు, పోలీసులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి సాగుతున్న తమ పోరాటానికి సరైన ముగింపు లభించిందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

# నందిగం సురేశ్‌కు రిమాండ్

**జూన్ 2 వరకు రిమాండ్ విధించిన కోర్టు**

**గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తున్న పోలీసులు**

**టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో నందిగం సురేశ్ అరెస్టు**




తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై దాడి కేసులో అరెస్టైయిన మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్ కు కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 2 వరకు నందిగం సురేశ్ కు రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీచేసింది. కోర్టు ఆదేశాలతో పోలీసులు ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తున్నారు. నందిగం సురేశ్ ను ఆదివారం ఉదయం అరెస్ట్ చేసిన పోలీసులు.. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం ఉదయం మంగళగిరి కోర్టులో ఆయనను హాజరు పరిచారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న నందిగం సురేశ్ అనుచరులను అక్కడి నుంచి వెళ్లగొట్టారు. ఇతరులు ఎవరినీ కోర్టు ప్రాంగణంలోకి అనుమతించలేదు.


### శ్రీశైలం ఆలయం చీఫ్ సెక్యూరిటీ

# ఆఫీసర్ పై సస్పెన్షన్ వేటు

**పది రోజుల క్రితం ఆలయానికి ఇతర మతస్థుల రాక**

**వారి వద్ద లభ్యమైన అన్యమత పుస్తకాలు**

**ఘటన వెలుగులోకి రావడంతో ఈవో చర్యలు**




ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని మల్లికార్జున స్వామి ఆలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) అయ్యన్నపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎస్. శ్రీనివాసరావు సస్పెన్షన్ వేటు వేశారు. సీఎస్ఓగా ఉద్యోగ బాధ్యతల పట్ల అయ్యన్న నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో ఈవో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, సుమారు పది రోజుల క్రితం, ఇతర మతాలకు చెందిన కొందరు వ్యక్తులు ఆలయ సందర్శన కోసం వచ్చారని తెలిసింది. ఆ సమయంలో వారి వద్ద అన్యమతానికి సంబంధించిన పుస్తకాలు ఉన్నట్లు క్యూ లైన్ల వద్ద భద్రతా సిబ్బంది గుర్తించారు. దీంతో సిబ్బంది వారిని అక్కడి నుంచి వెనక్కి పంపించారు. అయితే, ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇతర మతస్థులు శ్రీశైలంలో కలకలం సృష్టించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, భద్రతాపరమైన అంశాల్లో సీఎస్ఓ అయ్యన్న నిర్లక్ష్యంగా ఉన్నారని భావించిన ఈవో శ్రీనివాసరావు, ఆయనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనపై తదుపరి విచారణ జరిపే అవకాశం ఉంది.

## అందాల పోటీల మీద కాదు అగ్ని ప్రమాదాల మీద కూడా దృష్టి పెట్టండి

**అగ్ని ప్రమాదంలో మరో ప్రాణం పోకుండా చూడండి...**



ముఖ్యమంత్రే హోమ్ మినిస్టర్ గా ఉన్నారు కాబట్టి ఘటన స్థలానికి వచ్చి ఉంటే అధికారులు ఇంకా బాగా పనిచేసేవారు.. సమ్మర్ వచ్చే ముందు అగ్నిమాపక సిబ్బందితో ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలి. ఫైర్ ఇంజన్లు వచ్చాయి కానీ వాటర్ లేవు.. సిబ్బందికి సరైన మాస్కులు లేవు... అంబులెన్స్ లో ఆక్సిజన్ సింగల్ లేకపోవడం దురదృష్టకరం... హైదరాబాదులో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదం... నిన్నటి రోజు దుర్భరమైన రోజుగా తమ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## సిందూర్'తో మనకెంత నష్టం?: రాహుల్



సిందూర్ సమయంలో పాక్కు ముందే సమాచారమిచ్చామన్న కేంద్రమంత్రి జైశంకర్ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ మరోసారి స్పందించారు. 'జైశంకర్ మౌనం వీడాలి. పాక్కు దాడి గురించి తెలియడం వల్ల భారత్ ఎన్ని యుద్ధ విమానాలు కోల్పోయిందో చెప్పాలని మరోసారి అడుగుతున్నాను. ఇది చాలా పెద్ద నేరం.. పౌరులకు నిజం తెలుసుకునే హక్కు ఉంది' అంటూ రాహుల్ పోస్ట్ చేశారు. ఇప్పటికే జైశంకర్ వ్యాఖ్యలపై %దీఖీ% క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే.

## ఇండోనేసియాలో బద్ధలైన అగ్నిపర్వతం



ఇండోనేసియాలో లెవోటోబి లకి-లకి అనే అగ్నిపర్వతం బద్ధలైంది. ఈ క్రమంలో 6కి.మీ ఎత్తుకు బూడిద ఎగసిపడుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. అగ్నిపర్వతం సమీపంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అలాగే అటువైపుగా వచ్చే విమానాలను దారి మళ్లించారు. మాస్కులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

## ఆపరేషన్ సిందూర్ను రాజకీయం చేయకండి: జైరాం



ఆపరేషన్ సింధూర్ను రాజకీయం చేయడాన్ని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ అన్నారు. దేశ భద్రతను కాంగ్రెస్ ఎప్పటికి రాజకీయం చేయదన్నారు. కల్నల్ ఖురేషీని మధ్యప్రదేశ్ మంత్రి అవమానించడం, ప్రొఫెసర్లను అరెస్ట్ చేయడం, %చీణూ జవీ% లనే సమావేశాలకు పిలవడం, రైల్వే టికెట్లపై మోదీ, ఆపరేషన్ సింధూర్ పేర్లను ముద్రించడం సరికాదన్నారు. విదేశాలకు %వీూ%లను పంపే ముందు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాలన్నారు.

## కొత్త పథకాన్ని ప్రారంభించిన రేవంత్



నాగర్ కర్నూల్ జిల్లా మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకానికి ఐదేళ్లలో 12,600 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో 6 లక్షల ఎకరాలను అభివృద్ధి చేయడం ద్వారా 2.1 లక్షల గిరిజన రైతులకు లబ్ధి చేకూర్చనుంది. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# భారత్-ఇరాన్ మధ్య కీలక చర్చలు..

**- చాబహార్ పోర్ట్, రవాణా కారిడార్‌పై అజిత్ దోవల్ దృష్టి - భారత్-ఇరాన్ మైత్రికి పెద్దపీట**

**- ఇరాన్‌తో భారత్ చర్చలు ముమ్మరం - ప్రాంతీయ శాంతిలో ఇరాన్ పాత్ర కీలకమన్న దోవల్**




భారత జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్.. ఇరాన్ అత్యున్నత భద్రతా అధికారి డాక్టర్ అలీ అక్బర్ అహ్మదియాన్‌తో సోమవారం టెలిఫోన్‌లో కీలక చర్చలు జరిపారు. ఈ సంభాషణలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, ముఖ్యంగా చాబహార్ పోర్ట్ అభివృద్ధి, అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ (ఐఎన్ఎస్‌టీసీ) వంటి కీలక ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టి సారించినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. అజిత్ దోవల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఇరాన్ పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్రను ప్రశంసించారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించుకోవడానికి, ముఖ్యంగా వ్యూహాత్మకమైన చాబహార్ పోర్టును అభివృద్ధి చేయడంలోనూ, అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్‌ను ముందుకు తీసుకెళ్లడంలోనూ భారత్ ఎంతో ఆసక్తిగా ఉందని అహ్మదియాన్‌కు వివరించినట్లు సమాచారం. చాబహార్ పోర్ట్, ఐఎన్ఎస్‌టీసీ ప్రాజెక్టులు భారత్‌కు వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైనవి. అఫ్ఘానిస్థాన్, మధ్య ఆసియా దేశాలతో నేరుగా వాణిజ్య సంబంధాలను నెరపడానికి చాబహార్ పోర్ట్ భారత్‌కు ప్రత్యామ్నాయ మార్గాన్ని అందిస్తుంది. అదేవిధంగా, ఐఎన్ఎస్‌టీసీ ద్వారా రష్యా, ఐరోపా దేశాలకు సరుకు రవాణా సమయం, ఖర్చు గణనీయంగా తగ్గుతాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల ఉన్నతాధికారుల మధ్య జరిగిన ఈ చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టుల పురోగతి వేగవంతం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ధనుంజయ్ రెడ్డిపై వైసీపీలో ఇంత వ్యతిరేకతా ?



వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో సీఎంవోలో చక్రం తిప్పిన ధనుంజయ్ రెడ్డిపై ఎంత వ్యతిరేకత ఉందో ఇప్పుడు బయటపడుతోంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు సహా ముఖ్యనేతలంతా ఆయనకు అలా జరగాల్సిందేనని సెటైర్లు వేసుకుంటున్నారు. ధనుంజయ్ రెడ్డికి మద్దతుగా కొంత మంది గుంటూరు, కృష్ణ నేతల్ని కోర్టు వద్దకు జగన్ పంపించారు కానీ వారుకూడా మనస్ఫూర్తిగా వెళ్లలేదు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కోసం ఎమ్మెల్యేలను ఎంపీలను.. ఇతర ముఖ్యనేతల్ని ఎప్పుడూ మనుషులుగా చూడలేదన్న అసంతృప్తి ఉంది. రోజంతా కూర్చోబెట్టి.. తర్వాత చూద్దామని చెప్పి పంపించిన సందర్భాలే ఎక్కువగా ఉంటాయి. ఎవర్నీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లనిచ్చేవారు కాదు. అందుకే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జక్కంపూడి రాజా లాంటి వారు ధనుంజయ్ రెడ్డి టార్గెట్ గానే విమర్శలు చేశారు. చాలా మంది మైకులు లేనప్పుడు ప్రైవేటు సంభాషణల్లో ధనుంజయ్ రెడ్డిని బూతులు తిడుతూంటారు. ఇప్పుడు ఆయన జైలుకు పోవడంతో వైసీపీ నేతల్లో చాలా మంది ఈగో శాటిస్ ఫై అయింది. చాలా రోజుల్లో జైల్లోఉండాలని వారు కోరుకుంటున్నారు. ఒక్కొక్కరు తమకు జరిగిన అవమానాలను గుర్తు చేసుకుంటున్నారు. ఓ అధికారిగా పని చేసిన వ్యక్తిగా ఇంతగా వ్యతిరేకత పెరగడం అసాధారణం అన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# రూపం మార్చుకుని... మరింత డేంజరస్‌గా దూసుకొస్తున్న కరోనా

**- ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కరోనా కేసుల పెరుగుదల**

**- హాంగ్‌కాంగ్, సింగపూర్‌లలో తీవ్రంగా ఇన్ఫెక్షన్లు - కొత్త వేరియంట్లు, వ్యాక్సిన్ల ప్రభావం తగ్గడమే కారణమని అంచనా**

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కరోనా మహమ్మారి మరోసారి ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తోంది. ముఖ్యంగా హాంగ్‌కాంగ్, సింగపూర్ వంటి ఆసియా దేశాల్లో గత కొన్ని వారాలుగా ఇన్‌ఫెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరగడమే కాకుండా, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య, మరణాలు కూడా అధికమవుతుండటం కలవరపెడుతోంది. దాదాపు ఏడాది విరామం తర్వాత కొన్ని ప్రాంతాల్లో మళ్లీ కేసులు నమోదు కావడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. గతంలో తీసుకున్న వ్యాక్సిన్ల ద్వారా లభించిన రోగనిరోధక శక్తి క్రమంగా తగ్గడం, కొత్త కరోనా వేరియంట్లు వేగంగా వ్యాప్తి చెందడమే ఈ ప్రస్తుత ఉద్ధృతికి ప్రధాన కారణాలుగా నిపుణులు భావిస్తున్నారు. అమెరికా అంటువ్యాధుల నిపుణుల సమాచారం ప్రకారం, ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో 70 శాతం వరకు ఎల్‌పీ.8.1 అనే కొత్త వేరియంట్ వల్లేనని, మరో 9 శాతం కేసులకు ఎక్స్ఎఫ్‌సీ వేరియంట్ కారణమని తేలింది. ఆగ్నేయాసియాలోని అనేక ప్రాంతాల్లో ఈ కొత్త వేరియంట్ల వ్యాప్తి ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే కరోనా బూస్టర్ డోసులు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఫ్లూ వ్యాక్సిన్ తరహాలోనే కోవిడ్ వ్యాక్సిన్‌ను కూడా పరిగణించాలని వారు చెబుతున్నారు. మరోవైపు, ఈ పెరుగుతున్న




ముప్పును ఎదుర్కొనేందుకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ), నోవావాక్స్ సంస్థ అభివృద్ధి చేసిన కొత్త వ్యాక్సిన్‌కు అత్యవసర వినియోగ అనుమతి మంజూరు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, మరోసారి కరోనా విలయతాండవం చేస్తుందేమోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి


# అబూసలీం, మోనికాబేడీలతోనూ
# కృష్ణమోహన్ రెడ్డికి లింకులు !



అసలు మాఫియా ఎలాంటిదో ఇప్పుడు ఏపీ లిక్కర్ స్కాం వెలుగులోకి తెస్తోంది. అరెస్టు అయిన జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి గతంలో గ్యాంగ్ స్టర్లు అబూసలీం, మోనికాబేడీలకు తప్పుడు పేర్లతో పాస్ పోర్టు ఇప్పించిన విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చారు. ఈ గ్యాంగ్ స్టర్ లవర్స్ ఇద్దర్నీ గతంలో బలగాలు పట్టుకున్నప్పుడు వారి వద్ద పాస్ పోర్టులు లభించాయి. ఆ ఫేక్ పాస్ పోర్టుల్లో అడ్రస్ కర్నూలు జిల్లా ఉంది. అక్కడ్నుంచి తీగలాగితే.. వారికి పాస్ పోర్టులు ఎలా బయటకు వచ్చాయో బయటపడింది. కృష్ణమోహన్ రెడ్డి చాలా మమంది అనుకుంటున్నట్లుగా ఐఏఎస్ కాదు. ఆయన ఎమ్మార్వో మాత్రమే. కర్నూలుజిల్లాలో ఎమ్మార్వోగా పని చేస్తున్నప్పుడు అబూ సలీం, మోనికా బేడీలకు వేరే పేర్లతో పాస్ పోర్టులు రావడంలో కీలక పాత్ర పోషించారు. నకిలీ ధృవీకరణ పత్రాలతో పాస్ పోర్టు వచ్చేలా చేశారు. అంతా ఆయనచేతుల మీదుగానే సాగింది. అదే సమయంలో పోలీస్ వెరిఫికేషన్ కూడా జరిగింది. ఆ పోలీస్ వెరిఫికేషన్ కర్నూలు ఎస్పీకి నేతృత్వంలో సాగింది. ఆ ఎస్పీకి ఎవరయ్యా అంటే.. మన పీఎస్ఆర్ ఆంజనేయులు. అంటే ఉద్దేశపూర్వకంగా తన అధికారాల్ని దుర్వినియోగం చేసి.. గ్యాంగ్ స్టర్ కు ఫేక్ పాస్ పోర్టు ఇప్పించి దేశం నుంచి పారిపోయేలా సహకరించారు. వీరికి నేరుగా అబూసలేంతో సంబంధాలు ఉన్నాయా.. మోనికా బేడీతో సంబంధాలు ఉన్నాయా లేకపోతే ఇంకెవరైనా మాఫియాలోని కీలక వ్యక్తుల కోసం సాయం చేశారా అన్నది తేలలేదు. అప్పట్లో వైఎస్ ప్రభుత్వం ఉండటం.. జగన్ రెడ్డి హవా కొనసాగుతూడంటంతో ఈ కేసు తేలిపోయింది. దొంగ పాస్ పోర్టులు ఇప్పించిన వీరిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి.. సాక్షులుగా మార్చారు. బయటపడ్డారు.కానీ ఇప్పుడు లిక్కర్ కేసులో దొరికిపోవడంతో పాత విషయాలు కూడా బయటకు వస్తున్నాయి. ఈ మాఫియా లింకులేందో ఇప్పుడు సిట్ అధికారులు వెలుగులోకి తెస్తే చాలా సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది.


# శతాబ్దాల అనంతరం శ్రీవారికి అఖండాలు విరాళం

## రంగనాయకుల మండపంలో విరాళాన్ని అందించిన మైసూరు రాజమాత



తిరుమల, 2025 మే 19: తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత శ్రీ ప్రమోదా దేవి రెండు భారీ వెండి అఖండాల(అఖండ దీపాలు)ను సోమవారం విరాళంగా అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహా రాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం. ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువుంటుంది. తిరుమలలోని రంగనాయకుల మండపంలో ఆమె ఈ భారీ వెండి అఖండాలను అందించారు.టీటీడీ ఛైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ‘వేగం పెంచిన నైరుతి రుతుపవనాలు’






నైరుతి రుతుపవనాలు ఈ నెల 24 నాటికే కేరళను తాకే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. పరిస్థితులు అనుకూలంగా మారడంతో వాటి గమనం వేగంగా ఉందని, ఇవే పరిస్థితులు కొనసాగితే 26 నాటికి రాయలసీమ, 29 నాటికి కోస్తాంధ్రలోకి ప్రవేశిస్తాయని చెబుతున్నారు. 2013లో కేవలం 14 రోజు లోనే రుతుపవనాలు దేశమంతటా విస్తరించాయని, ఈ ఏడాది అంతకంటే వేగంగా కదులుతాయని చెబుతున్నారు.

# పాక్కు గూఢచర్యం.. వ్యాపారి అరెస్టు



పాక్కు గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలతో మరొకరు అరెస్టయ్యారు. రాంపూర్కు చెందిన వ్యాపారి షహాద్ను పోలీసులు అరెస్టు చేశారు. క్రాస్ బోర్డర్ స్మగ్లింగ్తో పాటు దేశ భద్రతా పరమైన అంశాలను పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్సు చేరవేస్తున్నాడని, ఏజెంట్లకు డబ్బు, దుస్తులు, ఇండియన్ సిమ్ కార్డులు కూడా అందజేశాడని పోలీసులు ఆరోపించారు. %ఖా% నుంచి కొందరిని కోసం పనిచేసేందుకు పంపాడని తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో తప్పిన పెను ప్రమాదం ..

**300 ట్రక్కుల ద్రవ ఉక్కు నేలపాలు**

**విశాఖ స్టీల్ ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ - 2 లో ప్రమాదం**

**కాలిపోయిన కేబుల్స్, దెబ్బతిన్న ట్రాక్**




విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం కర్మాగారంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బ్లాస్ట్ ఫర్నేస్ – 2లో సుమారు 300 ట్రక్కుల ద్రవ ఉక్కు నేలపాలైంది. ఫర్నేస్ నుంచి టర్బో ల్యాడిల్ కార్ (టీఎల్‌సీ)లోకి ద్రవ ఉక్కు నింపి, ఎస్ఎంఎస్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, ఒక్కసారిగా టీఎల్‌సీకి రంధ్రం పడి ద్రవ ఉక్కు కింద పడిపోయింది. దీంతో మంటలు చెలరేగి కేబుల్స్ కాలిపోయి, ట్రాక్ దెబ్బతింది. అయితే, ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంపై స్టీల్ ఇంటర్ అధ్యక్షుడు పి.వి. రమణమూర్తి, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు. రామస్వామి స్పందిస్తూ, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిపుణులైన సిబ్బందితో పనులు చేయించాలని డిమాండ్ చేశారు.

# లిక్కర్ కంపెనీలు చెబుతున్న నిప్పులాంటి నిజాలు !



ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో బాధితులైన లిక్కర్ కంపెనీలన్నీ భయపడకుండా బయటకువచ్చి తాము ఇచ్చిన లాంచాలు, తీసుకున్న వారి గుట్టు మొత్తాన్ని బయట పెడుతున్నాయి. తాజాగా ఆర్థోస్ అనే కంపెనీ యజమానాలు తమ కణతకు తుపాకి గురి పెట్టి మరీ ఎలా దోపిడీ చేశారో వివరించారు. ఈ పని చేసింది అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి. ఖజురహో అనే బ్రాండ్ మద్యాన్ని వీరికి జగన్ అప్పచెప్పారు. వారి వద్ద నుంచి కమిషన్లు తీసుకోమని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాంతో వారు రెచ్చిపోయారు. లిక్కర్ కంపెనీల్ని చాలా వరకూ వైసీపీ నేతలు స్వాధీనం చేసుకున్నారు. ఉత్పత్తిని గుప్పిట్లో పెట్టుకున్నారు. కొన్ని కంపెనీల్లో కేసు బాటిల్స్ కు ఇంత అని చెప్పి కమిషన్ వసూలు చేశారు. ఆ కమిషన్ ను నగదు రూపంలోనే కాకుండా.. బంగారం సహా ఇతర మార్గాల్లో వసూలు చేసుకున్నారు. ఇందు కోసం తప్పుడు కంపెనీలు సృష్టించారు. ఖర్చు లేని చోట ఖర్చు చూపించారు. లాజిస్టిక్స్ అని.. అవనీ..ఇవనీ ఇతర ఖర్చులు చూపించారు. ఆ సొమ్ము అంతా లిక్కర్ స్కామర్ల చేతుల్లోకి పోయింది. చాలా లిక్కర్ కంపెనీలు నేరుగా ఫిర్యాదు చేయకపోయినా తాము ఎలా ముడుపులు చెల్లించామో వివరాలు ఇచ్చారు. తమపై కేసులు రాకుండా.. తమ వ్యాపారాలు దెబ్బతినకుండా చూసుకుటూ వారు.. ఐదు సంవత్సరాల పాటు తమ రక్తాన్ని పీల్చిన వారిని బుక్ చేసేందుకు ఆధారాలు ఇస్తున్నారు. దాదాపుగా అన్ని కంపెనీలకు చెందిన వారు..తమను ఎలా బెదిరించి లిక్కర్ వ్యాపారాన్ని, కమిషన్లను కొట్టేశారో వివరించారు. ఇందులో గ్యాంగ్ మొత్తం ఉంది. అన్ని వివరాలు సీఐడీ సిట్ రెడీ చేసింది.

# ఎందరో జ్యోతి మల్హోత్రాలు - మన చుట్టూనే దేశద్రోహులు !


భారత్ లో ఉంటూ పాకిస్తాన్ కోసం పని చేస్తున్న వారిని ఇప్పుడు నిఘా సంస్థలు గురి పెట్టి మరీ పట్టుకుంటున్నాయి. హర్యానాలో జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్ తో పాటు ఆరుగురిని అరెస్టు చేశారు. అక్కడ్నుంచి వరుసగా అరెస్టులు చేస్తున్నారు. తాజాగా తెలంగాణలో సంగారెడ్డిజిల్లాలో పని చేస్తున్న ఓ తాపీమేస్త్రిని కూడా అరెస్టు చేశారు. వీళ్లంతా పాకిస్తాన్ కు అత్యంత కీలమైన సమాచారాన్ని చేరవేరస్తున్నారు. అందు కోసం కోసం టెక్నాలజీని అందరూ వినియోగించుకున్నట్లుగానే వినియోగిస్తూ..అనుమానం రాకుండా పని పూర్తి చేస్తున్నారు.

**జ్యోతి మల్హోత్రా విస్తృత పర్యటనలు**

ట్రావెల్ వ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రా పెహల్గాం దాడి జరగడానికి ముందు అక్కడ వీడియోలు చేశారు. ఆమె నిర్వాకాలు వెలుగులోకి వస్తూంటే అందరూ ఆశ్చర్యపోతున్నారు. చివరికి సికింద్రాబాద్ కూడా ఆమె వచ్చారు. కేరళ, ఒరిస్సాల్లోనూ కీలక వీడియోలు చేశారు. ఇవన్నీ టూరిజం అంటే ఇష్టం ఉండేవారికి నచ్చే వీడియోలు అనుకుంటారు.కానీ.. అవన్నీ పాకిస్తాన్ లోని తనకు పని అప్పచెప్పిన ఏజెంట్లకు సమాచారం ఇచ్చేందుకు చేసిన వీడియోలు. ఆమె వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

**చాలా మంది జ్యోతి మల్హోత్రాలు !**

ఉద్దేశపూర్వకంగా పాక్ కోసం పని చేసిన కొందరు.. డబ్బుల కోసం కక్కుర్తి పడిన కొందరు.. తాము చేస్తున్నది స్పైయింగ్ కాదు అని తెలియక మరికొందరు .., దేశానికి ద్రోహం చేశారు.కొంత మంది భారత సిమ్‌లతో పాకిస్తాన్ లో వాట్సాప్ ఖాతాలను క్రియేట్ చేసుకున్నారు. భారత్ కు చెందిన సున్నిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి పాకిస్తాన్ కు చెందిన



వారు అనేక ప్రయత్నాలు చేశారు. సోషల్ మీడియా వచ్చాక వారి పని సులువు అయింది. ఫలితంగా ఎంతో మంది.. వారి ట్రాప్ లో పడ్డారు.

**ఇప్పుడు పూర్తి స్థాయిలో నిఘా !**

ఇప్పుడు పాకిస్తాన్ వైపు వెళ్తున్న ప్రతి సిగ్నల్ ను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. అలాంటి వారిపై నిఘా పెట్టి పట్టుకుంటున్నారు. దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని చేరేవేసేవారిని కనిపెడుతున్నారు. అయితే వీరిలో చాలా మందికి తాము స్పైయింగ్ చేస్తున్నామని కూడా తెలియదు. డబ్బుల కోసమో.. మరో విధంగానో ట్రాప్ లో చిక్కుతున్నారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగానే ఈ పనులు చేస్తున్నారు. తెలిసి చేసినా.. తెలియక చేసినా.. అది దేశద్రోహమే అవుతుంది.

# పాకిస్తాన్ మళ్లీ ఆ పీడకలను కోరుకుంటుందా ?

కాల్పుల విరమణ ఒప్పందం నిన్నటితో ముగిసిపోయిందని సోమవారం నుంచి మళ్లీ యుద్ధం అంటూ సోషల్ మీడియాలో కొంత మంది ప్రచారం చేసేస్తున్నారు. కానీ ఓ వైపు పాకిస్తాన్ అప్పుల కోసం ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ కార్యాలయం ముందు పడిగాపులు పడుతోంది. ఓ ఎనిమిది వేల కోట్ల అప్పు ఇచ్చేందుకు ఆ సంస్థ అంగీకరించింది. అయితే బోలెడన్ని షరతులు పెట్టింది. అందులో ఒకటి భారత్ తో ఉద్రిక్తతలు పెంచుకోకపోవడం. ఆ లోన్ ఇంకా శాంక్షన్ కాలేదు. పాక్ అకౌంట్లో పడలేదు. ఆ లోన్ ఏదో వస్తే ఏదో ఒకటి చేద్దాం అనుకుంటున్నారేమో కానీ.. అదిఇంకా రాలేదు. పాకిస్తాన్ కు ఇప్పుడు భారత్ తో యుద్ధం కన్నా.. తమ ఆర్థిక సమస్యలు, రోజు గడవడం చాలా ముఖ్యంగా మారింది. యుద్ధం వల్ల ఎయిర్ బేస్‌లు దెబ్బతిన్నాయి. వాటిని రిపేర్ చేయించుకునే పరిస్థితి కూడా లేదు. ఇప్పుడు మళ్లీ భారత్ తో ఉద్రిక్తతలు అంటే .. ఏదో సినిమాల్లో బ్రహ్మానందం డైలాగ్ .. " ఇక చాల్లేరా" అని ఆర్మీ చీఫ్‌గా షాబాజ్ షరీఫ్ చెబుతాడు. కాల్పుల విరమణ ప్రకటించినప్పటి నుంచి భారత్ %-% పాక్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. కానీ అది ఉగ్రవాదంపై మాత్రమే. కాల్పుల విరమణపై మాత్రమే. అంతకు మించి చర్చలు జరగాలంటే.. రెండే రెండు అజెండాలు ఉండాలని భారత్ చెబుతోంది. ఒకటి పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశం.. రెండోది ఉగ్రవాదుల అప్పగింత. ఈ రెండింటిపై చర్చించేందుకు



పాకిస్తాన్ సిద్ధపడదు. భారత్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. తీవ్రంగా విరుచుకుపడుతోంది. తమ డిమాండ్లు అవేనని చెబుతోంది. ఇంకోసారి ఉగ్రదాడి జరిగితే పాకిస్తాన్ అంతు చూస్తామని బహిరంగంగానే హెచ్చరికలు పంపుతోంది. కానీ పాక్ మాత్రం కుక్కిన పేనులా పడి ఉంది. ఇక్కడే అసలేం జరుగుతోందో అర్థమైపోతుందిగా ?. మళ్లీ యుద్ధమంటే ఎవరు నమ్ముతారు?

# బంగాళాఖాతంలో శక్తి తుపాను..

### ఏపీ, తెలంగాణకు బిగ్ వెదర్ అలర్ట్.. ముఖ్యంగా ఈ జిల్లాల వారు బీ కేర్ ఫుల్..



దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇది తుపానుగా మారనుంది. దీనికి శక్తి తుపాను అని పేరు పెట్టారు. దీంతో ఇవాళ్టి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణసహా దక్షిణాది రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశం కూడా ఉందని, వర్షం పడే సమయంలో చెట్ల కిందకు వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏపీలో ఇవాళ ఉదయం నుంచి సాయంత్రం వరకూ వాతావరణం మేఘావృతం అయ్యి ఉంటుంది. సాయంత్రం రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, ఆయా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో ఇవాళ అక్కడక్కడా భారీ వర్షం కురుస్తుందని ఐఎండీ తెలిపింది. సాయంత్రం 5గంటల తరువాత పశ్చిమ తెలంగాణలో వర్షం మొదలై రాతంత్రా కురిసే అవకాశం ఉంది. గద్వాల్, మహబూ నగర్, నిజామాబాద్, బెల్లంపల్లి, జగిత్యాల ఇలా కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, గాలి వేగాన్ని బట్టి వర్షం పడే ప్రాంతాలు మారే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

# పాకిస్థానీలకు నేను బావను.. చూసి నేర్చుకుంటారు: ఒవైసీ



'ఆపరేషన్ సిందూర్'కు తాను మద్దతునివ్వడంతో విమర్శలు చేస్తున్న పాకిస్థానీలకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చురకలంటించారు. 'వాళ్ల దేశంలో ఎవరూ లేనట్లున్నారు. ఇక నేను మాత్రమే వాళ్లకి బావలా కనిపిస్తున్నాను. నా అంత బాగా మాట్లాడేవారు, అందమైనవాళ్లు పాక్లో లేనట్లున్నారు. సర్లే నన్ను చూడనివ్వండి. నా మాటలు విననివ్వండి. వాళ్ల జ్ఞానం కూడా పెరుగుతుంది' అని పేర్కొన్నారు.

## పాతబస్తీ అగ్నిప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి



హైదరాబాద్ పాతబస్తీలో జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన ట్వీట్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మరోవైపు ఘటనా స్థలాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. ఆయన వెంట ఎంఐఎం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ కూడా ఉన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు అచ్చంపేట నియోజకవర్గం పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వెంట పాల్గొన్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి తదితరులు మర్యాదపూర్వకంగా సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం..

## కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలి

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కౌన్సిల్ జిల్లా మాజీ చైర్మన్, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల**

**వెలిజర్ల గ్రామ వేడుకలకు హాజరైన విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు**



గ్రామాల్లో కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంతో పాటు ఐక్యతగా వర్ధిల్లాలని రంగారెడ్డి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కౌన్సిల్ జిల్లా మాజీ చైర్మన్, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు పేర్కొన్నారు. ఫరూఖ్ నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో బొడ్రాయి పండుగ, శివాలయ పునర్నిర్మాణం ధ్వజస్తంభ ఏర్పాటు కార్యక్రమాలకు విశాల శ్రావణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఆహ్వానం పలికి సన్మానం చేశారు. పూజల అనంతరం వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందిన నాడే గ్రామాల్లో శాంతి వాతావరం నెలకొంటుందని గ్రామం సర్వతముఖాభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు. గ్రామ పండుగ కోసం తమన ఆహ్వానించినందుకు గ్రామ పెద్దలకు ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# బీఆర్ఎస్‌లో కవిత లొల్లి... ఇందుకోసమేనా?



భౌగోళిక తెలంగాణ వచ్చింది కానీ, సామాజిక తెలంగాణ రావాల్సి అవసరం ఉందని బీఆర్ఎస్ ను డిఫెన్స్ లో పడేసిన కవిత చేసిన ఈ కామెంట్స్ వెనక వ్యూహం ఉందా? బీఆర్ఎస్ లో ప్రాధాన్యత కోసమే తను ఉద్దేశపూర్వకంగా ఈ కామెంట్స్ చేశారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. కల్వకుంట్ల కవిత రాజకీయం బీఆర్ఎస్ లో తీవ్ర ప్రకంపనలు రేపుతోంది. కొద్దికాలంగా బీఆర్ఎస్ తో ఏమాత్రం సంబంధం లేకుండానే ఆమె కార్యక్రమాలు చేపడుతున్నారు. పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతోనే తను వ్యవస్థాపకురాలైన జాగృతి తరఫున పొలిటికల్ యాక్షన్స్ చేస్తున్నారన్న ప్రచారం విస్తృతంగా కొనసాగుతోంది. ఆమె సొంతంగా చేపడుతున్న కార్యక్రమాల వలన పార్టీకి ప్రయోజనం ఏమో కానీ, అవన్నీ బీఆర్ఎస్ ను వేలెత్తి చూపుతున్నాయి. ఇటీవల సామాజిక తెలంగాణ రావాల్సిన అవసరం ఉందని కవిత వ్యాఖ్యానించడం పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో సామజిక న్యాయానికి పెద్దపీట వేయలేదని చెప్పడమే. ఇదే ఆమె బీఆర్ఎస్ పై అసంతృప్తిగా ఉన్నారనేందుకు కారణమైంది. పార్టీలో కవితకు ప్రాధాన్యత లేకపోవడంతోనే ఈ కామెంట్స్ చేశారని చర్చ కూడా నడిచింది. దీంతో ఏదో జరగబోతుందని భావించి కవితకు బీఆర్ఎస్ నేతలు నచ్చజెప్పారని , ఆమె మాత్రం నో వే అన్నటుగా గాసిప్స్ వచ్చాయి. ఇదిలా ఉండగానే ప్రస్తుతం బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నికపై కసరత్తు జరుగుతూన్న క్రమంలో తనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వాలని కవిత ఖరాఖండిగా తేల్చి చెప్పినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్న మాట. దీనికి కేటీఆర్ నిరాకరించడంపై కవిత అసంతృప్తిగా ఉన్నారని, ఈ కారణంగానే తనపై పార్టీలో ఎవరు కుట్రలు చేస్తున్నారో తనకు తెలుసు అని, సమయం వచ్చినప్పుడు వాటన్నింటిని బయటపెడుతానని వార్నింగ్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అమెరికా వెళ్ళిన కవిత తిరిగి వచ్చాక తదుపరి కార్యాచరణ ప్రకటిస్తారని అంటున్నారు.

# 17 మంది ప్రాణాలు తీసిన ఏసీ కంప్రెషర్!




పాతబస్తీలో జరిగిన ఘోర ప్రమాదంలో పదిహేడు మంది చనిపోయారు. ఏసీ కంప్రెషర్ పేలిపోవడం వల్ల వచ్చిన పొగతో అందరూ ఉక్కిరి బిక్కిరి అయ్యారు. స్పృహకోల్పోయారు. అగ్నిప్రమాదం గురించి సమాచారం తెలుసుకుని వచ్చి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. అందర్నీ ఆస్పత్రికి తరలించారు. మొదట నలుగురు, ఐదుగురు చనిపోయారని అనుకున్నారు కానీ.. మృతుల సంఖ్య 17కు చేరింది. వీరిలో మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రధాని మోదీ కూడా స్పందించారు. చార్మినార్ దగ్గరలో గుల్జార్ హౌస్ ఉంది. ఈ కాంప్లెక్స్ లో ఓ బంగారు దుకాణాన్ని బెంగాల్ కు చెందిన వ్యక్తి నిర్వహిస్తున్నారు. వీరి ఇంటికి బెంగాల్ నుంచి బంధువులు వచ్చారు. నాలుగు కుటుంబాలకు చెందిన వారు వచ్చారు. వీరంతా భవనం పై అంతస్తులో ఉన్న దుకాణం యజమాని ఇంట్లోనే ఉంటున్నారు. రాత్రి అందరూ ఇంట్లో పడుకున్నారు. ఆ సమయంలో ఏసీ పేలిపోయింది. పొగ విపరీతంగా వచ్చింది. కొంత మంది పరిస్థితిని గమనించి కిందకు వచ్చే ప్రయత్నం చేశారు. టెర్రస్ పైకి వెళ్లేందుకు ఉన్న మెట్ల గేటుకు తాళం వేయడంతో ..కిందకువచ్చేందుకు ప్రయత్నించారు. అయితే అవి చాలా చిన్న మెట్లు. గుహలా ఉండటంతో సాధ్యం కాలేదు. ఈ లోపు పొగపెరిగిపోయింది. పదిహేడు మంది చనిపోవడంతో ప్రభుత్వం కూడా దిగ్భ్రాంతికి గురయింది. ముఖ్య నేతలంతా వచ్చి సహాయ చర్యలు పర్యవేక్షించారు. ఏసీ పేలిపోవడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగిందని దానివల్లనే ఈ ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. చనిపోయిన వారంతా బంధువులు.. దాదాపుగా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో విషాదం అలుముకుంది.

# గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి

**- చార్మినార్ వద్ద గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్నిప్రమాదం - ఘటనలో 17 మంది మృతి**

**- మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం - అందించాలని ప్రభుత్వానికి కేసీఆర్ సూచన**

**- బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్న కేటీఆర్ - మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్న హరీశ్ రావు**




హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ దగ్గర గుల్జార్‌హౌస్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అగ్నిప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రమాద బాధితులకు తమ పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇప్పటికే తమ పార్టీ బృందం ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతోందని కేటీఆర్ తెలిపారు. గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాఠశాల విద్యాశాఖ రంగారెడ్డి జిల్లా తెలంగాణ రైజింగ్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం



**తెలుగు వెలుగు మే 19**

తేదీ 5 మే, 2025 నుండి 19 మే, 2025 వరకు 15 రోజుల పాటు జరిగిన వేసవి శిక్షణ శిబిరాన్ని శంకర్పల్లి మండల విద్యాధికారి శ్రీ సయ్యద్ అక్బర్ సందర్శించడం జరిగింది. వారు ఈ సందర్భంగా శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాన్ని మన శంకర్పల్లి మండలంలో విజయవంతంగా కొనసాగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి, చిత్రలేఖనము, యోగ-ధ్యానం, డ్రాయింగ్, పెయింటింగ్, చేతిరాత, క్రీడలు వంటి పలు అంశాల్లో తర్ఫీదు నివ్వడం జరిగిందని తెలిపారు. మరి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల వైపు గ్రామంలోని పిల్లలందరినీ మళ్లించి పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచడానికి ఈ సమ్మర్ క్యాంపు ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మోకిల తాండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాములు, ఉపాధ్యాయులు కే శివకుమార్ మండల సీనియర్ ఉపాధ్యాయులు పి ఆశీర్వాదం గ్రామ యువకులు మహేష్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులందరికీ ప్రింటెడ్ కాపీ రైటింగ్ కు సంబంధించినటువంటి తెలుగు, ఆంగ్లంనకు సంబంధించినటువంటి నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది. నేటితో ఈ శిక్షణ శిబిరం ముగిసిందని తెలిపారు.




## నటుడు మిథున్ చక్రవర్తికి నోటీసులు



బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తికి బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అనుమతి లేకుండా నిర్మించిన వాటిని తొలగించాలని.. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మలాడ్లోని తన స్థలంలో మిథున్.. అనుమతి లేకుండా గ్రౌండ్ ఫ్లోర్, మూడు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టినట్టు నిర్మించలేదని మిథున్ తెలిపారు. కాగా, తాను అక్రమంగా నిర్మించలేదని మిథున్ తెలిపారు.

## దేవాలయాలను పునః నిర్మించుకుందాం.. హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం..

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**



ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో శివాలయం, రామాలయం మరియు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్, శ్రీనివాస్ చారి, దొడల వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బొడ్రాయి పండుగ గ్రామదేవతను (బొడ్రాయి) పూజించే ఒక సాంప్రదాయమని, బొడ్రాయి అనేది గ్రామం యొక్క పునాది రాయి అని, ఇది గ్రామం యొక్క సంక్షేమానికి చిహ్నంగా భావిస్తారని అన్నారు. దేవాలయాలను పునః నిర్మించుకుందామని, అదేవిదంగా హిందూ ధర్మన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. ముఖ్యం గా యువత హిందూ ధర్మ రక్షణకై పాటు పడాలని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వెలిజర్ల గ్రామస్తులకు ఆ పరమ శివుని యొక్క కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, అదేవిదంగా షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, ముఖుందం గౌడ్, శంకర్ నాయక్, సాయి, సురేష్ఆ శివ ప్రశాంత్ రెడ్డి, చంద్రకాంత్ (బబ్లు) సుధాకర్ నర్సింలు శ్రీనివాస్ తిరుపతయ్య రాజు దేవేందర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొమ్ము వెంకన్నబాబును పరామర్శించిన బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..



ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన డాక్టర్ మహర్షి తండ్రి డాక్టర్ వెంకన్న బాబు, మృతుడి సతీమణి డాక్టర్ రజితను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఓదార్చారు. సోమవారం ఆయన స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులను కలుసుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆత్మహత్యలకు సమస్యలు పరిష్కారం కావని పేర్కొన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆత్మహత్యలకు పాల్పడకూడదని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుమోహన్ సింగ్, శ్యామ్ సుందర్ రెడ్డి, కుడుముల బాల్ రాజ్,మహేందర్ రెడ్డి, రంగన్న గౌడ్, మిద్దె గణేష్,అనిల్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## తంగేళ్లపల్లి - వెంకిర్యాల వాగు బ్రిడ్జికి మోక్షం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ**

**కాంగ్రెస్ యువ నాయకుడు జితేందర్ రెడ్డి హర్షం**




షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని కొందుర్గు నుండి నవాబ్ పేట్ వెళ్లే రోడ్డు మధ్యలో తంగేళ్లపల్లి వెంకిర్యాల మధ్యలో గల వాగు వంతెన పనులను త్వరలో తిరిగి ప్రారంభించబోతున్నట్లు ఆర్ అండ్ బి ఈఈ రవీందర్ తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామ ప్రజలతో కలిసి సోమవారం వంతెనను పరిశీలించడం జరిగింది ఎన్నో రోజుల నుండి కొందుర్గు నుండి నవాబ్ పేట్ మరియు మహబూబ్ నగర్ వెళ్లే వాహనదారులు మరియు స్థానిక మండల ప్రజల కష్టాలను చూసి చలించిన ఎమ్మెల్యే శంకర్ కాంట్రాక్టర్ కు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడంతోపాటు వ్యక్తిగతంగా నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని కూడా సమకూరుస్తానని హామీ ఇవ్వడంతో సంబంధిత కాంట్రాక్టర్ కూడా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గానికి ఇటువంటి శాసనసభ్యులు ఉండడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అని మండల యువ నాయకుడు జితేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# వెలిజర్ల గ్రామంలో ఆధ్యాత్మిక ప్రభంజనం

**భక్తిశ్రద్ధలతో శివాలయం, రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలు**

**దేవాలయాల ప్రారంభోత్సవం ధ్వజ స్థంభం పూజలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు**





ఫరూఖ్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం, రామాలయం ప్రారంభోత్సవ భక్తి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధ్వజ స్తంభం ప్రతిష్ఠ,నవగ్రహాలకు పూజ, నంది ప్రతిష్ఠ,కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్, కటికెల తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి కావాలి నర్సింహులు, జాయింట్ సెక్రటరీ అనిమి గణేష్ గౌడ్, సభ్యులు ,మట్ట వెంకటేష్ గౌడ్, ఆర్ బాబు నాయక్ ,దొడల శివ కుమార్ యాదవ్, దొడల వెంకటేష్ యాదవ్,ఈరమోని రాజు, తూప్పరి కుమార్, మంగలి నరేష్, షాద్ నగర్ ప్రముఖ సీనియర్ న్యాయవాది మోముల బసప్ప, గ్రామ నేతలు మాజీ ఎంపీటీసీ వాడ్యాల నర్సింహ రెడ్డి, వాడ్యాల లింగారెడ్డి, కరణం రాములు, తవుడు శెట్టి స్వరాజ్ బాబు,రత్నాకర్ రెడ్డి, మేక జయరాంరెడ్డి, మేక రఘునందన్ రెడ్డి, కావాలి జగన్ ,జాంగారి జంగయ్య, యువ నాయకుడు జాంగారి రవి, దొడ్డి రాందాస్, కందురీ ముఖుంద గౌడ్,నేతలు అనిమి బాలరాజు గౌడ్, అనిమి శివ రాజ్ గౌడ్, పోలే పల్లి విష్ణు గౌడ్,దొడ్డి రవీందర్,వాడ్యాల సత్యం రెడ్డి, చాకలి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ జాంగారి నర్సింహులు , మార్కెట్ కమిటీ డైరక్టర్ నందిగామ చాకలి నర్సింహులు ,తుప్పరి శేఖర్, కావాలి యాదయ్య, కావాలి చిన్న నర్సింహులు, కావాలి కెవిఎం,కావాలి జంగయ్య,కావాలి బాల నర్సింహులు, అనిమి ముకుంద గౌడ్,వట్టెల మహేష్ యాదవ్, సంగెం నర్సింహ గౌడ్,తూప్పరీ వెంకటయ్య, వెంకటయ్య నాయక్, అనిమి రమేష్ గౌడ్, రఘు గౌడ్, అఖిల్ గౌడ్,నవీన్ బాబు, దోడల శ్రీనివాస్ యాదవ్ , శ్రీధర్ రెడ్డి,మట్ట సురేష్, మంగలి నరేష్, దొడల వెంకటేష్ యాదవ్,తమ్మలీ బుచ్చయ్య, వేముల నర్వ రాఘవేందర్ , తుప్పారీ రమేష్, సురేందర్, మంగలి ప్రవీణ్,కావాలి యుగంధర్, కావాలి వెంకటేష్, దొడ్డి శ్రీశైలం,సునీల్ రెడ్డి, ఎర్ర పెంటయ్య,దాస్య నాయక్, టాఖ్య నాయక్, వట్టెల మహేష్ యాదవ్, మంగలి మహేష్, సురేష్ , గ్రామస్తులు, యువజన సంఘాల నేతలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే గ్రామాల్లో ఐక్యత

**మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ**

**వెలిజర్ల శివాలయాన్ని సందర్శించిన ఎంపీ డీకే అరుణ**

**బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు**

**ఎంపీ డీకే అరుణ వెంట పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితర నాయకులు**






ఆధ్యాత్మిక తత్వంతోనే గ్రామాల్లో ఐక్యత వెల్లివిరిస్తుందని స్నేహభావం పెంపొందిస్తుందని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, గ్రామ శివాలయ దేవాలయ పునర్నిర్మాణం తదితర వేడుకలకు పాలమూరు పార్లమెంటు సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు డీకే అరుణతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు, షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్, బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్, శ్యాంసుందర్ రెడ్డి, కుడుముల బాలరాజ్, ఇస్నాటి శ్రీనివాస్, గిరిజన నాయకులు లష్కర్ నాయక్, రంగయ్య గౌడ్,ఎదిరా రాజు, బోయ అశోక్ మిద్దె గణేష్ మహేష్ అనిల్ కుమార్ గౌడ్ రాజు నాయక్ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. గ్రామాలు శివాలయాన్ని పునర్నిర్మాణం చేయడం సంతోషకరమైన విషయమని గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఎంతో ముఖ్యమని తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ గ్రామంలో భారతీయ జనతా పార్టీకి మంచి మెజార్టీ లభించిందని ఈ సందర్భంగా డీకే అరుణ ధన్యవాదాలు తెలిపారు.

# బొడ్రాయికి మొదటి బోనం సమర్పణ

**తొలి మ్యాతరి బోనాన్ని సమర్పించిన దళిత బిడ్డ “జాంగారి రవి”**

**వెలిజర్ల బొడ్రాయి పండుగలో విశేష సందడి**



బొడ్రాయి గ్రామ పుట్టుకను సూచిస్తుంది. అది గ్రామం యొక్క నాభి లేదా బొడ్డులాంటిది. బొడ్రాయిని శీతలాదేవి అమ్మవారి ప్రతికృతిగా భావిస్తారు. శీతలాదేవి గ్రామానికి రక్షణ కల్పిస్తుందని నమ్ముతారు. గ్రామంలో అరిష్టాలు ఏర్పడినప్పుడు శీతలాదేవి యంత్రాన్ని బొడ్రాయి అడుగుభాగంలో ప్రతిష్ఠించి, పూజలు చేస్తారు.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పండుగ వేడుకలలో సోమవారం అంగరంగ వైభవంగా తొలి బోనాన్ని గ్రామానికి చెందిన జంగారి రామయ్య కుమారుడు మాదిగ నాయకుడు, దళిత బిడ్డ జాంగారి రవి బొడ్రాయికి బోనాన్ని సమర్పించారు. బొడ్రాయికి తన ముక్కును చెల్లించుకున్నారు. ఒళ్లంతా పసుపు పూసుకుని మెడలో దండలు వేసుకొని నెత్తిపై బోనంకొండ వేప మండల తో నిమ్మకాయల హారంతో గ్రామంలో ఊరేగింపుగా జంగారెడ్డి రవి తొలి బోనాన్ని అంగరంగ వైభవంగా సమర్పించడం విశేషం. బొడ్రాయికి తొలి బోనాన్ని సమర్పించినందుకు సంతోషంగా ఉందని జంగారి రవి మీడియాకు తెలిపారు. ఆటపాటలతో తప్పెట్ల తాళాలతో ఆధ్యాత్మికంగా కొనసాగుతున్న బొడ్రాయి పండుగ కార్యక్రమం గ్రామంలో విశిష్టతను సంతరించుకుంది. తొలి బోనాన్ని మ్యాతరీల తరపున సమర్పించారు. బొడ్రాయి పండుగ సందర్భంగా గ్రామంలో శివాలయ దేవాలయాన్ని పుణ నిర్మాణం చేయడం అదేవిధంగా ధ్వజస్తంభం ప్రతిష్ట తదితర కార్యక్రమాలను పూరి జనాల మధ్య అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్ గ్రామ పెద్దలు కటికల తిరుపతి యాదవ్ ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు జాయింట్ సెక్రెటరీ సభ్యులు మట్ట వెంకటేష్ గౌడ్ ఆర్ బాబు నాయక్ దూడల శివకుమార్ యాదవ్ దొడల వెంకటేష్ యాదవ్ ఇరముని రాజు తుప్పరి కుమార్ మంగలి నరేష్ గ్రామ నాయకులు జగన్ జంగారి జంగయ్య దొడ్డి రాందాస్ కందూరి ముఖేందర్ గౌడ్, చాకలి కృష్ణ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగారెడ్డి నరసింహులు నందిగామ చాకలి నరసింహులు తుప్పరి శేఖర్ కావలి యాదయ్య కావలి చిన్న నరసింహులు కెవిఎం జంగయ్య బాల నరసింహులు జంగారి శ్రీకాంత్ జంగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఆలయ శిఖర సంప్రోక్షణ

**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా**





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గందేశంకర్ మరియు కోశాధికారి పోలా శశిధర్ , కల్వ మాణిక్యం, శివ కరుణాకర్, వినోద్, ప్రవీణ్,ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఏం సాని శ్రీనివాసులు, ప లభట్ల పాండు రంగం, పెద్ది రామ్మోహన్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ , దండు రామ్మోహన్ గడ్డం నందకిషోర్ దండు శ్రీనివాస్, పలబట్ల శివకుమార్, గడ్డం ఆంజనేయులు చెరుకుపల్లి సురేష్, గుంత సత్యనారాయణ, గజవాడ యశ్వంత్ రాజ్, దండు నవీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయాత్ర

# విజయవంతం చేయండి

**మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపు**

**షాద్ నగర్ విహెచ్ పి, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల**




వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. ఎంపీ డీకే అరుణ చేతుల మీదుగా వీరహనుమాన్ విజయయాత్ర పోస్టర్ ను సోమవారం ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. షాద్ నగర్ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వీరహనుమాన్ విజయ యాత్రని ఈసారి కూడా మే 22 గురువారం సాయంత్రం 4:00 గంటలకు షాద్ నగర్ లోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి నిర్వహించడం జరుగుతుందనీ నిర్వాహకులు ఎంపికు తెలియజేశారు. ఇందులో భాగంగా పాలమూరు ఎంపీ డీకే అరుణ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీకే అరుణమ్మ మాట్లాడుతూ షాద్ నగర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్రలో ప్రతి హిందువు కుటుంబ సమేతంగా విచ్చేసి యాత్రలో పాల్గొనాలని, హనుమాన్ జన్మోత్సవాన్ని హిందువులందరు లంకా దహనంలో హనుమంతుల వారి శక్తి సమర్థ్యలకు నిదర్శనముగా వీర హనుమాన్ విజయంగా జరుపుపుకుంటామని ఈ కార్యక్రమం రామాయణ ఇతిహాసాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క హిందూ యువకుడు తమ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ హిందూ యువతకు డీకే అరుణ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకుడు చెట్ల వెంకటేష్, మాది జెడ్పిటిసి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



హైదరాబాద్ పర్యటనలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ క్రమంలో దమ్మపేట మండలం లోని గండుగులపల్లి గ్రామానికి చెందిన వంకా వెంకటమ్మ అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదే విధంగా కేర్ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న అశ్వారావుపేట మండల పరిధిలోని జమ్మిగూడెం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

## ఘనంగా ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ ఆలయాల నాలుగవ వార్షికోత్సవం



**తెలుగు వెలుగు నిజాంబాద్**

జిల్లా(ఏర్గట్ల మండలం)లోని భట్టాపూర్ గిరిజన తాండ లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయాలు నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో సోమవారం గిరిజనులు ఆలయ నాలుగవ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. తమ బంజారుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జగదంబ మాత ఆలయాలు నిర్మించుకున్నామని ప్రతి సంవత్సరం ఆలయం ముందర భోగ బండార్, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ప్రజలు సుఖసంతో శాలతో ఉండాలని, పాడిపంటలు బాగుండాలని, వేడుకుంటామని అన్నారు ప్రతి ఒక్కరు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడ నడవాలని శాంతితో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బంజర సంఘ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు,పాల్గొన్నారు.

## దుష్ప్రచారం ఆపండి.. మేం షహీన్ క్షిపణిని వాడలేదు: పాక్






STATEMENT BY THE SPOKESPERSON IN RESPONSE TO INDIAN MEDIA'S BASELESS CLAIMS REGARDING PAKISTAN'S USE OF SHAHEEN MISSILE IN OPERATION BUNYANUN MARSOOS (BM)

In response to Indian Media's baseless claims regarding Pakistan's use of Shaheen missile in Operation Bunyanun Marsoos (BM), the Spokesperson has stated:

The Ministry of Foreign Affairs has firmly rejected the unfounded allegations circulating in certain segments of the Indian media, which falsely claim that Pakistan employed the Shaheen missile during Operation Bunyanun Marsoos (BM).

These claims originated following the release of a video by the Indian Army's official Twitter handle, purportedly showing the use of Pakistan's Shaheen missile. Upon realizing that the claim was unsubstantiated, the Indian Army promptly deleted the misleading video. However, by then, sections of the Indian media had already amplified the false narrative without verification. Regrettably, some Indian outlets continue to propagate this misinformation.

It is noteworthy that the Indian Army's official handle has remained silent on the matter, offering neither clarification nor retraction for the erroneous post.

Analysts observe that such disinformation campaigns are part of a deliberate attempt to obscure India's setbacks in Operation Sindoor, which were a result of Pakistan's demonstrated conventional military capabilities. Additionally, these fabricated stories align with New Delhi's ongoing efforts to promote a misleading narrative regarding the ceasefire and baseless allegations of so-called "nuclear blackmail" by Pakistan.

The range of weapons used by Pakistan is detailed in the ISPR press release dated 12 May 2025. The Pakistan Armed Forces employed precision-guided, long-range Fatah series missiles—F1 and F2—as well as advanced munitions, highly capable long-range loitering killer drones, and precision long-range artillery. The military sites in India and in IIOJ&K targeted by these assets are also listed in the ISPR Press Release of 12th May.

Disseminating unverified and inflammatory content not only undermines regional stability but also reflects poorly on the professionalism of official institutions.

భారత్పైకి తాము షహీన్ క్షిపణిని ప్రయోగించినట్లు భారత మీడియా దుష్ప్రచారం చేస్తోందంటూ పాక్ ఓ ప్రకటనలో మండిపడింది. 'భారత ఆర్మీ ట్విటర్లో విడుదల చేసిన వీడియో వల్ల ఈ ఆరోపణలు ఊపందుకున్నాయి. వారు ఆ వీడియోను తొలగించినా ప్రచారం మాత్రం ఆగలేదు. ఆపరేషన్ సిందూర్లో తగిలిన ఎదురుదెబ్బల్ని కవర్ చేసేందుకు భారత్ ఇలాంటి దుష్ప్రచారాన్ని చేస్తోంది. మా ఆయుధాల వివరాల్ని ప్రెస్మీట్లో స్పష్టం చేశాం' అని పేర్కొంది.

## విదేశీ జైళ్లలో 23 వేలమంది పాకిస్థానీయులు!



విదేశీ జైళ్లలో 23 వేలమంది పాకిస్థానీయులు ఉన్నారు. ఆయా నేరాల కింద తమ దేశానికి చెందిన 23,456 మంది పౌరులు ప్రస్తుతం విదేశాల్లో జైళ్లలో ఉన్నారని పాకిస్థాన్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఒక్క సౌదీ అరేబియాలోనే 12 వేలమందికిపైగా పాకిస్థానీయులు జైలులో ఉన్నారని పాకిస్థాన్ ప్రకటించింది. అలానే భారత్, అమెరికా, శ్రీలంక వంటి దేశాల్లో కూడా వారి దేశానికి చెందిన వారు ఉన్నట్లు తెలిపింది.

## పార్టీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్




రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్.. జన్ సూరజ్ పార్టీ స్థాపించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీకి తొలి జాతీయ అధ్యక్షుడిగా బీజేపీ మాజీ ఎంపీ ఉదయ్ సింగ్ పేరును ఇవాళ ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. జన సూరజ్ కమిటీలో ఉన్న 150 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఉదయ్ సింగ్ను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు.

# గూడు కోసం గొప్పలు చెప్పి.. "గోడు" మిగిల్చారు..!

- పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేక పోయారు - షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"
- షాద్ నగర్ పట్టణంలో 3,4, 19, 20,21 వార్డులలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన - భారీగా తరలివచ్చిన పట్టణ కాంగ్రెస్ శ్రేణులు
- ఆర్భాటంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కార్యక్రమాలు
- అసంపూర్తిగా గత పాలకులు నిర్మించిన డబల్ బెడ్ రూంలు - డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మతులకు రూ. 7 కోట్లు



పేద ప్రజల గూడు కోసం గొప్పలు చెప్పి ఏది మిగిల్చకుండా గత పాలకులు అన్యాయం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కంకణబద్ధులై ఉన్నామని అందులో భాగంగానే నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోగల 3, 4, 19, 20, 21 వార్డులలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో అనేకమంది లబ్ధిదారుల ఇళ్ల స్థలాల వద్దకు వెళ్లి భూమి పూజ నిర్వహించారు పలుగు పారా పట్టి మట్టిని తీశారు. అనంతరం ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పేదల గుడు కోసం ఎన్నో గొప్పలు చెప్పి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నియోజకవర్గంలో ఇవ్వలేదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరిచేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి 3500 ఇల్లు ప్రభుత్వం కేటాయిస్తుందని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ గృహాల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టమన్నారు. ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవడానికి తాము ముందుకు వస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతు కుటుంబం నుండి వచ్చారని నిరుపేదల బడుగు బలహీన వర్గాల సబ్బండ వర్గాల కష్టనష్టాలు తెలిసిన ఒక సామాన్య వ్యక్తిగా వారు కలలుగన్న కలల సౌధం ఇందిరమ్మ గృహం అని భావించి నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పచేసి ఆగం చేశారని ఘాటుగా విమర్శించారు. అప్పులను అధిగమించి కష్టనష్టాలను ఓర్చుకొని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.

**డబుల్ బెడ్రూం ఇళ్ల అసంపూర్తి పనులకు రూ. 7కోట్లు**

గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే కోలుకొని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఓర్చుకొని ముందుకు సాగుతుంటే కొందరు అవాకులు చావాకులు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు ఎన్నో గొప్పలు చెప్పి గూడు లేకుండా పేదలకు గూడు మిగిల్చారని విమర్శించారు. గత పది ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పేదలకు పంచలేదని అన్నారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కిటికీలు, తలుపులు లేవని విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం కూడా లేదని అన్ని అసంపూర్తిగా చేసి పోయారని పేదలకు 10 ఏళ్ల నుండి గొప్పలు చెప్పుకొని కేవలం వారిని ఓటు బ్యాంకుగా మార్చుకున్నారే తప్ప వారికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అసంపూర్తి నిర్మాణాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ తదితర అధికారులతో మాట్లాడడం జరిగిందని ఈ పనుల కోసం ఏడుకొండల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని త్వరలోనే పనులు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని అదేవిధంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణాలకు కూడా పూర్తిస్థాయిలో సహకరించమని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం ఆయా వార్డులలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఘనంగా స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత , మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి,శ్రీనివాస్ నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, జ్యమద్ ఖాన్, ఇబ్రహీం,మురళి మోహన్(అప్పి), కొప్పునూరి ప్రవీణ్,రమేష్,రవి కుమార్, యాదగిరి యాదవ్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, మాధువలు, తుపాకుల శేఖర్,శ్రీహరి గౌడ్,కృష్ణ, రాయికల్ శ్రీనివాస్, సీతారాం, నవీన్, ఖదీర్, మంగ అశోక్, నీరటి వాసు, మన్నె రవి, రాజు, గడ్డమీద రమేష్, మనీష్, అన్వర్,శివ కుమార్, మున్సిపల్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలకు రూ. 300 కోట్లు... పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?: బండి సంజయ్

**కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పుష్కర స్నానం ఆచరించిన బండి సంజయ్**

**పుష్కరాల ఏర్పాట్లకు రూ.35 కోట్లు చాలా తక్కువని విమర్శ**




పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో స్నానం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద పుష్కర పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 35 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏర్పాట్లకు ఏమాత్రం సరిపోదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు వస్తే, అక్కడి బీజేపీ ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే, పుష్కరాలను కుంభమేళా తరహాలో కోట్లాది మంది భక్తులను తరలించి ఎంతో వైభవంగా నిర్వహించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. "అందాల పోటీలకు రూ. 300 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రూ.35 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం?" అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాలను కేవలం ఈ ప్రాంతానికే పరిమితం చేయడం సరైన పద్ధతి కాదని, వచ్చే పుష్కరాలకైనా ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో ఈ ప్రాంతానికి చెడ్డపేరు వచ్చిందని, కనీసం ఈ పుష్కరాల ద్వారానైనా మంచి పేరు రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# పాక్‌కు ఆపరేషన్ సిందూర్ వివరాలను లీక్ చేసిన ముఠా గుట్టురట్టు

- పంజాబ్‌లో పాక్ గూఢచర్య నెట్‌వర్క్ భగ్నం - ఇద్దరు యువకులను అరెస్ట్ చేసిన పోలీసులు
- 'ఆపరేషన్ సిందూర్' వివరాలు ఐఎస్ఐకి లీక్ - సైనిక కదలికలు, వ్యూహాత్మక స్థలాల సమాచారం చేరవేత




దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్న మరో గూఢచర్య ముఠా గుట్టును పంజాబ్ పోలీసులు రట్టు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు రహస్యాలు చేరవేసిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. అరెస్టయిన వారిని గురుదాస్‌పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, కరణ్‌బీర్ సింగ్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వీరి వయసు 19 నుంచి 20 సంవత్సరాల మధ్య ఉంటుందని వెల్లడించారు. ఈ యువకులు 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన సున్నితమైన వివరాలతో పాటు, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో భారత సైనిక దళాల కదలికలు, ఇతర వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాల సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకి చేరవేసినట్లు పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. నిఘా వర్గాల నుంచి అందిన పక్కా సమాచారంతో వీరి మొబైల్ ఫోన్లను తనిఖీ చేయగా, పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్న విషయం స్పష్టమైందని వివరించారు. నిందితుల నుంచి మూడు మొబైల్ ఫోన్లు, ఎనిమిది లైవ్ క్యాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ యువకుల బ్యాంకు ఖాతాల్లోకి లక్ష రూపాయలు జమ అయినట్లు బోర్డర్ రేంజ్ డీఐజీ సతీందర్ సింగ్ పేర్కొన్నారు.గత 20 రోజులుగా వీరు పాకిస్థాన్‌కు రహస్య సమాచారాన్ని అందిస్తున్నారని తెలిపారు. గురుదాస్‌పూర్ పోలీసులు ఈ గూఢచర్య ముఠాను విజయవంతంగా ఛేదించారని డీఐజీ వెల్లడించారు. పట్టుబడిన యువకులు మాదకద్రవ్యాలకు బానిసలయ్యారని కూడా ఆయన వెల్లడించారు. నిందితులపై అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ అంశంలో జైశంకర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..

- తీవ్రంగా స్పందించిన విదేశాంగ శాఖ
- ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ ఆరోపణల ఖండన
- దాడికి ముందే పాక్‌కు సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- జైశంకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందన్న కేంద్రం
- రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమన్న బీజేపీ, పీఐబీ
- ఆపరేషన్ మొదలయ్యాకే సమాచారం ఇచ్చామని వివరణ




'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఆపరేషన్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌తో పాటు ఇతర దేశాలకు సమాచారం అందించారని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చెప్పినట్లుగా కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇది పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన తొలి దశలోనే, అంటే ఆపరేషన్ మొదలైన తర్వాత, పాకిస్థాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలకు సమాచారం అందించినట్లు కేంద్రమంత్రి జైశంకర్ తెలిపారని విదేశాంగ శాఖ వివరించింది. అయితే, దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లిందని, దీనివల్ల పాకిస్థాన్ అప్రమత్తమైందని కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ ఆరోపించడం పూర్తిగా నిరాధారమని పేర్కొంది. జైశంకర్‌పై రాహుల్ గాంధీ చేస్తున్నవి అసత్య ఆరోపణలని తెలిపింది. బీజేపీ కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది. కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్ చేసిన ప్రకటనను బీజేపీ ఈ సందర్భంగా గుర్తు చేసింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా, భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం హెచ్చరించినట్లు లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నారని బీజేపీ తెలిపింది. కేంద్రమంత్రి జైశంకర్ విదేశాల్లో ఉన్న సమయంలో ఆయనపై కాంగ్రెస్ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ మండిపడింది. మరోవైపు, పీఐబీ సైతం కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి జైశంకర్ ఆపరేషన్‌కు ముందు సమాచారం ఇచ్చినట్లు ఎక్కడా ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని, పాకిస్థాన్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా చేయడం వల్ల పాకిస్థాన్ ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆయన ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం గట్టిగా ఖండించింది.

# నిలువ నీడ కల్పించండి

- బ్యాంకు ల ఆధ్వర్యంలో షేడ్ వేయండి. - పార్కింగ్ కల్పించండీ. - పోలీసుల చలాన్లు తప్పించండి.



మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో గల తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంకు, ఎస్ బీ ఐ ల అధికారులు బ్యాంక్ నియమాలకు విరుద్ధంగా నిల్చోవడానికి, వాహనాల పార్కింగ్ కు,కూర్చోవడానికి నీడ లేక, బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాండూర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ విషయమై సోమవారం రోజున తాండూర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేసి తదనంతరం వారు మాట్లాడుతూ ఈ రెండు బ్యాంకులలో సుమారు 20 వేలకు పైగా ఖాతాదారులు ఉన్నారని అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఖాతాదారులు కలిగిన ఈ బ్యాంకులలో ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చల్లని నీరు మరియు బ్యాంకు ముందర ప్రజలు కూర్చోవడానికి వీలు కల్పిస్తూ అలాగే బయట కాని వెనుక కాని వాహనాలు నిలుపుకోవడానికి ఎండ పడకుండా మరియు వచ్చేది వర్షాకాలం కాబట్టి రైతులు రుణాల కోసం వస్తారు. గంటల తరబడి వేచి వుండాల్సి వస్తుంది. కావున ఒక షెడ్డు కానీ లేదా ఇప్పుడు తాత్కాలికంగా ఒక గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని అలాగే బ్యాంకు ముందర వాహనాలు నిలపడంతో పోలీసులు చలాన్లు వేస్తున్నారని ఈ చలాన్ల బాధ తప్పే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే బీసీ పాయింట్లు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయాలని తద్వారా వృద్ధులకు వికలాంగులకు గ్రామాలలోనే నగదు అందుబాటులో అందుతుందని అలాగే బ్యాంకు నియమ నిబంధనలు పాటించని బ్యాంకు మేనేజర్లపై కలెక్టర్కు, బ్యాంకు ఆర్ఎం కు సిఫార్సు చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరుతున్నాము.

# హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ సేవలు అభినందనీయం

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**




హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ సేవలు అభినందనీయ మనీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యము, నిత్యావసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి అటువంటి వారిలో ఒంటరిగా జీవిస్తూ నిరుపేదలైన వృద్ధ మహిళలను ఎంపికచేసి వారికి బియ్యం,కిరాణా సరుకులు అందించడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కెపిహెచ్బి కాలనీ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రీ మహాదేవ జీర్ణోద్ధరణ సహిత శ్రీ పార్వతి దేవి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజేశ్వరరావు పాల్గొని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి దివ్యదర్శనమును గావించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదఆశీర్వచనలతో ఆశీర్వదించగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. రాజేశ్వరరావు ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకొని ఆలయ కమిటీ సభ్యులకు కొన్ని సలహాలు సూచనలు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా తన చేతుల మీదుగా వడ్డించి సేవ చేసుకున్నారు. తదనంతరం కమిటీ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్.ఎస్.ఎన్ రాజు, ఎల్లారెడ్డి, వి శ్రీనివాసరావు, ఏ ప్రదీప్, తుల్జా గణేష్, సత్యనారాయణ, బాలాజీ నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గోపి వారి మిత్ర బృందం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరంలో పేలుళ్లకి ప్లాన్!




హైదరాబాద్లో పట్టుబడిన ఇద్దరు ఉగ్రవాదులు విచారణలో సంచలన విషయాలు ప్రస్తావించినట్లు సమాచారం. 'సిరాజ్, సమీర్తో పాటు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన ఇంకో నలుగురు కలిసి ఓ బృందంగా ఏర్పడ్డారు. సౌదీలో ఉన్న ఐసిస్ హ్యాండ్లర్ నుంచి వీరికి ఆదేశాలు వస్తుండేవి. అతడి ఆదేశాల మేరకు సిరాజ్, సమీర్ విజయనగరంలో తమ పేలుడు పదార్థాల్ని ప్రయోగించాలనుకున్నారు' అని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

## డ్రైవర్ ఉద్యోగాలు..
## భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత



దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలి వచ్చారు. హైడ్రా ఆధ్వర్యంలోని 200 డ్రైవర్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులన్నీ ఆయా విభాగాలకు చెందిన వాహనాలు నడపడానికి సంబంధించినవిగా సమాచారం. కాగా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వేల సంఖ్యలో నిరుద్యోగులు హైదరాబాద్ లోని హైడ్రా కార్యాలయానికి క్యూ కట్టడం గమనార్హం.

## షాద్ నగర్ ఏసిపి ఎన్.సి రంగస్వామి బదిలీ

**షాద్ నగర్ నూతన ఏసిపిగా లక్ష్మీనారాయణ**




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్.సి రంగ స్వామి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల లో భాగంగా రంగస్వామి రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు. అదేవిధంగా రంగస్వామి స్థానంలో మహబూబ్ నగర్ సిసిఎస్ విభాగం లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టనున్నారు. రంగస్వామి ఏసీపీగా దాదాపు రెండు సంవత్సరాలకు పైగా పైగా సేవలు అందించారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు.



పటాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం సోమవారం ఉదయం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహెూత్సవానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ,"సత్యాలపై నిలబడే ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వీరబ్రహ్మేంద్ర స్వామి జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆయన్ని స్మరించుకుంటూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి గారు, ఆలయ అధ్యక్షులు శ్రీశైలం గారు, శ్రీకాంత్ గారు, శంకర్ గారు, ప్రవీణ్ గారు, విజయ్ కుమార్ గారు, నరసింహ గారు, శివమ్ గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాన్,మోటార్ బైక్ "ఢీ"కొని ఇద్దరుకి గాయాలు

**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**



అనపర్తి కుమ్మరి వీధిలో ఇంట్రా వి 30 వ్యాన్,మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులకు బలమైన గాయాలు కావడం జరిగిందని ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.సోమవారం పీరా రామచంద్రపురం కు చెందిన కోడి ప్రదీప్,లంక మనోహర్ అనపర్తి పాత హరిజన పేట లోని బంధువుల ఇంటికెళ్ళి తిరిగి వెళ్ళుతుండగా ఈ సంఘటన జరిగిందని ఎస్ఐ తెలిపారు.వెంటనే తాను, సిబ్బంది,పరిసర ప్రాంతానికి చెందిన కొంతమంది అనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసికెళ్ళడం జరిగిందని శ్రీను నాయక్ చెప్పారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ శ్రీను నాయక్ చెప్పారు.

## కేపీ హెచ్బి కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి పై

# రెండు వేర్వేరు కేసులు నమోదు

### నమ్మకద్రోహం, చీటింగ్ లతోపాటు బెదిరింపు, రెచ్చగొట్టడంతోపాటు దుర్భషలాడరని అభియోగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేర్ సతీష్ రెడ్డి పై కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్లో రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. కేపీ హెచ్బి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సనతనగర్ జెక్ కాలనీకి కె చెందిన ఆర్ మురళీమోహన్ (60) 2022 సంవత్సరంలో ల్యాండ్ డెవలప్మెంట్, వర్చేనికోసం వెతుకుతుండగా మల్లిఖార్జున్ అనే ఎజెంట్ ఇచ్చిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ విలేజ్తో 11.22 ఎకరాల భూమి ఉందని తెలుసుకుని ల్యాండ్ ఓనర్ ఆర్. బ్రహ్మానందరెడ్డి, అతని భార్య జయశ్రీలను కలిశారు. భర్తకు ల్యాండ్ డీలింగ్పై అంతగా అవగాహన లేదని, తన తమ్ముడైన కేపీ హెచ్బి కాంగ్రెస్ నాయకుడు చేరిన తీవ్ర రెడ్డి కలిసి మాట్లాడాలని మురళీమోహన క్కు సూచించారు. జయశ్రీ సూచన మేరకు జేపీ హెచిబికాలనీ హెచ్ఐజి 107 లోనివాసం ఉండే కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేర్ సతీష్ రెడ్డిని కలిసి జయశ్రీతో ఫోన్లో మాట్లాడించారు. దీంతో 20.22 అక్టోబరు 27న సతీష్రెడ్డికి 25 లక్షల రూపాయల అడ్వాన్సు క్యాష్ రూపంలో తరువాత మరుసటి రోజు మరో 25 లక్షల రూపాయలను, అదే సంవత్సరం డిసెంబరు 18న 37 లక్షల నగదుతో సహా మొత్తం కోటి రూపాయలను నగదు రూపంలోచెలిచాడు. 2023 జనవరి 07న 50 లక్షలను ఆర్టిజిఎస్ రూపంలో 50 లక్షల రూపాయలను, చెక్కురూపంలో కలిపి జోట్ల 07 లక్షల రూపాయలను చేరిసతీష్ రెడ్డికి బాధితుడు మురళీమోహన్ సతీష్ రెడ్డికి ముట్టజెప్పారు. అయితే ల్యాండ్ అగ్రిమెంట్ ఇవ్వాలని మురళీ మోహన్ సతీష్ రెడ్డిని వలు మార్లు డిగిగినా స్పందించక పోవడంతో అతని అక్క జయశ్రీని కలిశారు. దురుద్దేశపూర్వకంగా జయశ్రీ పేరుతో ఇచ్చిన చెకను సతీష్రెడ్డి తన బ్యాంకు అకౌంట్లో వేసుకుని చెక్ బౌన్స్ చేయడంతోపాటు కోర్టు చె బౌన్స్ కేసు వేసి ఇబ్బందులకు గురి చేశారని జయశ్రీకి తెలియజేయడంతోపాటు 29 అక్టోబరు 2022న డవలప్మెంట్ అగ్రిమెంట్ చేయించి అందులో ల్యాండ్ ఓనర్ బ్రహ్మానందరెడ్డి, విటనెస్లుగా జయశ్రీతోపాటు కేర్ సతీష్ రెడ్డిలు సంతకాలుచేశారు. రిజిస్ట్రేషన్ గురించి ల్యాండ్ ఓనర్లు అయిన బ్రహ్మానందరెడ్డి భార్య జయశ్రీకి అడుగగా తనకు కోటి రూపాయలు రావాల్సి ఉందని ఇప్పటి వరకు తనకు అందలేదని చెప్పింది. ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చినా సతీష్రెడ్డి, బ్రాహ్మానందరెడ్డి, జయశ్రీలు వివిధ రకాలుగా భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతూ నగదు రూపంలో చెల్లించినా చెల్లించనట్లుగా నమ్మకద్రోహ, మోసానికి పాల్పడుతున్నట్లుగా బాధితులుకు కేపీ హెచ్బిలి పోలీసులకు ఆశ్రయించారు. విచారణ జరిపిన కేపీ హెచ్బి పోలీసులు కాంగ్రెస్ నాయకుడు శేరీసతీష్ రెడ్డి బిఎన్ ఎస్ యాక్టు 2023 లోని 316 (నమ్మకద్రోహం) 318 (చీటింగ్) కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**సతీష్ రెడ్డి పై మరో కేసు నమోదు**

ఫోన్లో అసభ్యంగా బూతులు తిట్టాడని పేర్కొంటూ కేపీ హెచ్బికాలనీకి చెందిన మరో కాంగ్రెస్ నాయకుడు విచారణ జరిపిన కేపీ హెచ్ఐబి పోలీసులు కాంగ్రెస్ నాయకుడు సతీష్ రెడ్డి పై బి ఎన్ ఎస్ యాక్టు 2023 లోని 816(నమ్మకద్రోహం) 818 (చీటింగ్) కేసునమోదు చేశారు. ఫోన్లో అసభ్యంగా బూతులు తిట్టాడని పేర్కొంటూ మరో కేసు నమోదు ఫోన్లో అసభ్యంగాబూతులు తిట్టాడని పేర్కొంటూ కేపీ హెచ్ బికా లనీకిచెందిన మరో కాంగ్రెస్ నాయకుడు శివాచౌదరి పిర్యాదు మేరకు కేపీహెచ్బిపోలీసులు శేరి నితీష్రెడ్డిపై కేసు నమోదు చేశారు. గతనెల 03న కేపీహెచ్బికాలనీకిచెందిన కాంగ్రెస్ నాయకుడు శేరి నితీష్రెడ్డి, బచ్చుమల్లి అనే వ్యక్తులు తనపై అసత్య ఆరోపణలతోపాటు అనభ్యవదజాలంతో దూషించారని పేర్కొంటూ కేపీహెచ్బి పిఎస్లో పిర్యాదు చేశారు. ఇద్దరు అధికార పార్టీకిచెందిన వారుకావడంతో పోలీసులు పిర్యాదును పట్టించుకోలేదు. దీంతో శివాచౌదరి కూకట్పల్లి కోర్టును ఆశ్రయించి ప్రైవేట్ కంప్లైంట్ దాఖలుచేశారు. కోర్టు ఆదేశాలమేరకే కేపీ హెచ్ఐపోలీసులు బిఎన్ఎస్ యాక్టు 2023లోని 351,362లకింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్నాయకుడు శేరి సతీష్రెడ్డి కేపీహెచ్బీకాలనీలోని పలు విషయాల్లో అనవసర జోక్యం చేసుకోవడం, భవన నిర్మాణదారులనుంచి వివిధ వ్యవస్థలను, అధికారులను, మీడియాను మేనేజ్చేస్తామని పెద్దమొత్తం లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానికంగా చర్చనియాంశంగా మారింది. సతీష్రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పార్టీ అధిష్టానం కు పిర్యాదు చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు ఒకరు తెలిపారు.

# మోడీ గ్యారెంటీ అంటే జైలుకు పంపడమేనా!



మోడీ గ్యారెంటీ అంటే...విపక్ష నేతలను జైళ్లకు పంపించడమేనని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాదు. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత విపక్షాల్లో కొంత భయం వచ్చింది. అయితే తప్పులు చేయనిదే ఇడి, సిబిఐ ఏమీ చేయలేవని తెలుసుకోవాలి. అలాగే చట్టాలకు తాము అతీతం అన్న భ్రమలను పాలకులు వీడాలి. ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ విషయంలో ఇదే వ్యాఖ్య చేసింది. సిఎం అయినంత మాత్రాన అవినీతి కేసుల్లో తప్పించుకోలేరని, అందరిలాగే సిఎంకు కూడా చట్టం వర్తిస్తుందని తెలిపింది. అవినీతి చర్యలకు పాల్పడే వారు ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్నా శిక్షకు గురి కావాల్సిందే. జగన్, కెసిఆర్ విషయంలోనూ అవినీతి కేసులను తవ్వి తీయాల్సిందే. అలాగే విపక్షాలు కూడా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అప్పులు చేసి, ఆస్తులు కూడబెట్టామని ప్రగల్భాలు పలుకుతున్నాయి. వేలకోట్ల అక్రమంగా సంపాదించి వ్యక్తిగత ఖజానాను నింపుకుంటు న్నాయి. తమ ముందున్న అన్ని మార్గాలను ఇందుకు వేదికగా చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఇందకు ప్రత్యక్ష ఉదాహరణ తెలుగు రాష్ట్రాలని చెప్పవచ్చు. తెలంగాణను లూటీచేసి, అప్పుల పాలు చేసిన కెసిఆర్ అధికారం కోల్పోవచ్చు గాక..చేసిన నష్టం పూడ్చడ మెలా అన్నది కూడా ముఖ్యమే. ఎపిలో ఇంతకంటే దారునమైన పరిస్థితితులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రాంతీలయ పార్టీల నేతలు చేస్తున్న అక్రమాలను నిలదీసేదెవరన్నదే ముఖ్యం. నిలదీయడమే కాదు.. అప్పులను ఎలా కడతారు.. ఎవరు కడతారన్నది కూడా ముఖ్యమే. అధికారం అనుభవించి, అప్పులు చేసిన వారు జవాబుదారీ తనం లేకుండా పోతే ఎలా? ఇకపోతే ప్రతిపక్షాలను వెంటాడే ముందు అధికార పక్షంలో అవినీతి జలగలను కూడా వదిలించాలి. అప్పుడే మోడీ చర్యల నిజాయితీ తెలుస్తుంది. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్య వ్యవస్థను సృష్టించడం సాధ్యం కాదు. తెలంగాణలో కెసిఆర్ కూడా ఇలాగే చేసి దెబ్బ తిన్నారు. విపక్ష కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలను అణగదొక్కితే తమకు తిరుగులేదని భావించారు. కాంగ్రెస్ ముక్త భారత్ కోసం మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం వేయని ఎత్తులు లేవు. ఆర్థికంగా ప్రతిపక్షం పీకనొక్కడం ద్వారా కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్న మోడీ 'కల' నెరవేర్చు కునేందుకు పన్నాగం పన్నుతూనే ఉన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్కు రూపాయి పుట్టకుండా చేశారు. ఖాతాలను స్తంభింప చేశారు. దేశంలో అధికార పక్ష నేతల నుంచి కార్పొరేట్ సంస్థల అధి నేతల వరకు ఎంతో మంది పన్నుఎగవేత దారులున్నారు. అంతెందుకు నిన్నగాక మొన్న నీరవ్ మోడీ ఆస్తులు వేలానికి లండన్ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇలా పన్నులు ఎగవేస్తున్న నేతల చిట్టా తీయాలి. మన దేశానికి చెల్లించాల్సిన పన్ను బకాయి లెంతగా ఎగవేశారన్నది కూడ ఆపారిపోయిన వారి విషయంలో లెక్కలు వేయాలి. దేశం వదిలి పారిపోయిన విజయ్ మాల్యా లాంటి వారిని ఎందుకు ఇంక ఉపేక్షిస్తున్నామో తెలుసుకోవాలి. కార్పొరేట్ కంపెనీటలకు పన్నులు మాఫీ చేయడం వంటి చర్యలు సహించరానదిగా భావించాలి. అలాంటి వారిని వదిలేసి దేశంలో అనేకులపైన దాడులు చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు జరిమానాలు విధిస్తూ, నోటీసులు మీద నోటీసులు జారీ చేయడం దేనికి సంకేతం? అంటే..మమతా బెనర్జీ చెప్పినట్లుగా విపక్షాలను బొక్కలో తోయమడే తమ లక్ష్యమని నిరూపించుకుంటున్నాని అనుకోవాలి. 370 సీట్లు గ్యారంటీ అంటూ మోడీ లెక్కలు వేయడం వెనకా ఈ కుట్ర దాగివుందని విపక్షాలు ఆరోపిస్తున్నా యి. మొత్తంమీద కాంగ్రెస్కు సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసింది. ఎన్నికలు జరగనున్న సమయ ంలో ఇలా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంకు ఖాతాలు జప్తు చేయ డం అంటే ఆ పార్టీని ఆర్థికంగా నిస్తేజం చేయడమే. అంటే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమ నాయకుల పర్యటన కోసం కనీసం రైలు టికెట్లు కొనే స్థితిలో కూడా లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం కుట్రగా ఉందిన రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు గమనార్హం. లెక్కలు చూపడంలో కాం గ్రెస్ అలస్యం చేసిన మాట వాస్తవం. అయితే పద్ధతి ప్రకారం, చట్టం ప్రకారం కాగ్రెస్పై చర్యలు తీసుకుని ఉంటే విమర్శలు రావు. 2017-18 నాటి లెక్కలు చూపనందుకు కూడా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను జప్తు చేశారని రాహుల్ తెలిపారు. నిజానికి రాజకీయ పార్టీలు ఆదాయం పన్ను లెక్కలు కరెక్ట్గా చూపాలి. లెక్కలు ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పొరపాటు చేసిందనే అనుకున్నా బ్యాంకు ఖాతాలు జప్తు చేయించడానికి ఎన్నుకున్న సమయం ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత తీవ్రమైన చర్య తీసుకోవడం వెనక విపక్షాలను ఎన్నికల సమయంలో ఆర్థికంగా దెబ్బచేయాలన్న కుట్ర దాగి ఉందను కోవడానికన్నా మించిన కారణం ఏమీ కనిపించడం లేదు. ప్రజాస్వామ్యం గొంతునొక్కడానికే తమ బ్యాంకు ఖాతాలు జప్తు చేశారని కాంగ్రెస్ ఆక్రోశించింది. కాంగ్రెస్ విషయంలోనో, వామపక్షాలపైనో ఈ దుర్నీతికి పాల్పడిందని సరిపెట్టుకోవడానికి వీల్లేదు. తప్పు చేసిన వారిని శిక్షించండంలో వెనకాడవద్దు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న వారందరూ తీవ్రంగా పట్టించు కోవలసిన అంశమిది. ఎన్నికల బాండ్లలో బీజేపీ బండారం బయట పడిన వెనువెంటనే కేంద్రం కాంగ్రెస్పై ఆదాయ పన్నుశాఖ ను ఉసిగొల్పిందన్న విమర్శలూ ఉన్నాయి. ఎన్నికల ముంగిట లెక్కా పత్రం,హద్దూ పద్దూ లేని జరి మానాలు విధించి ప్రతిపక్షాలను ఎన్నికల ప్రచారం కూడా చేసుకో నీయకుండా ముందే ముందరి కాళ్లకు బంధాలు వేస్తోంది. మరో వైపు జార్ఖండ్ సీఎం సోరెన్, ఢిల్లీ సీఎం కేజీవ్రాల్లను అరెస్టు చేయడం,ఇతరులను దర్యాప్తుల పేరుతో వేధించడం, ఇదంతా గమనిస్తే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కమలదళం వేస్తున్న ఎత్తుగడలుగా భావించాలి. చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. అందరినీ ఒకేలా చూడాలి. అధికార, విపక్షం అన్న విభేదాలు అస్సులు రాకూడదు. అవినీతి విషయంలో కూడా అందరినీ ఒకే గాటన కట్టాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం మనగలుగుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

### - షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్ - రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్గా ఉన్న రేవంత్కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది.

## డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...








**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి పీపుల్స్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతాపరెడ్డితో ఉన్న అనుబంధాన్ని మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకుంటూ పీపుల్స్ హాస్పిటల్ ద్వారా కూకట్పల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతో సేవ చేశారని అలాగే తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ సిటీ అధ్యక్షులుగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆడపడుచు గావు గంగమ్మ కి సారె సమర్పణ





**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**

అనపర్తి పాతవూరిలో గల గావు గంగమ్మ తల్లికి స్థానిక కెనాల్ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి భక్తులు సారె సమర్పించారు.సోమవారం ఆలయ అర్చకులు భోగేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పసుపు, కుంకుమతో పాటు అమ్మవారికి చీర పట్టుకుని ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి సారె సమర్పించారు.దీనికి ముందు భోగేశ్వర శర్మ వెంకటేశ్వర స్వామి ఆడపడుచు గావు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు అనపర్తి పాతవూరిలో గల గావు గంగమ్మ తల్లికి స్థానిక కెనాల్ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి భక్తులు సారె సమర్పించారు. సోమవారం ఆలయ అర్చకులు భోగేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పసుపు, కుంకుమతో పాటు అమ్మవారికి చీర పట్టుకుని ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి సారె సమర్పించారు.దీనికి ముందు భోగేశ్వర శర్మ వెంకటేశ్వర స్వామి ఆడపడుచు గావు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు.

## కుటుంబపెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్ఎస్కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్ఎస్కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జివిస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్ధత లేదు. స్వార్ధ రాజకీయాల్లో అవి కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది.

## మొక్కుబడిగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం !




ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవ సాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయిం చాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడు కోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడి గా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది. ఈ విధంగా మనం చేస్తున్న అకృత్యాల వల్ల కార్బన్ ఉద్గారం ఎక్కువ కావడం తో వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధులు,వివిధ రకాల మెదడు, గుండె సమస్యలు పెరుగుతున్నాయి. వాయు కాలుష్యం పెరిగి తీవ్రమైన ఊపిరితి త్తుల వ్యాధులు, ఉబ్బసం, మెదడులో రక్తం గడ్డ కట్టడం, కంటిచూపు మందగించడం లాంటిరుగ్మతలు ఎక్కువ అవుతున్నా యని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి. నేడు మనం నిత్యం వాడే పాలు పండ్లు కూరగా యలు కలుషితమౌతున్నాయి. అలాగే పండించే పంటలు కాష్యంబారిన పడుతున్నాయి. ఈ పదార్థాలు తినడం వల్ల కూడా విపరీతమైన ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నాం. కాలుష్యం ఫలితంగా ప్రపంచంలో మానవజాతి నయం చేయలేని భయంకర రోగాలబారిన పడి వైద్య, ఆరోగ్య రంగానికి సవాల్‌గా పరిణమిం చడం చూస్తున్నాం. అతి పారిశ్రామికీకరణ అన్నది మానవాళిని దెబ్బతీస్తుందని గుర్తించాలి. పచ్చని పంట పొలాలు విషతుల్యం అవుతాయి. ఇటీవల విశాఖలో జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటన తక్కువదేమీ కాదు. ఇలాంటి పరిశ్రమలు అవసరమా అన్నది ఆలోచన చేయాలి. మనకున్న భూమిని, ప్రకృతిని కాపాడుకు నేందుకు గట్టి సంకల్పం కావాలి. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావ రణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీక రణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తి నప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంక పర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తా యి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టా లు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి

# వేతనాల్లో లింగ వివక్ష తొలగిపోయేది ఎప్పుడు!



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో లింగ వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. కాకపోతే కాస్త ఎక్కువ తక్కువల అంతే! అయితే వివక్షను అంతానికి పాలకులు ఎప్పటిక ప్పుడు ప్రతిన బూనుతూనే ఉన్నారు. కానీ ఫలితం ఏక్కడ? అన్ని రంగాలలోనూ వివక్ష కొనసాగుతూనే ఉంది. ..అంతే బలంగా. ప్రజల సంగతి పక్కన పెడితే.. మరి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయ్! అవి చెబుతున్న మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా వేతనాల విషయంలో తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనమన్న సూత్రం అపహాస్యానికి గురవుతోంది. వేతనాల్లో లింగ వివక్షతో పాటు సామాజిక వివక్ష కొనసాగుతోంది. ఒకే పనిచేసే ఉన్నత కులస్తులకు, అదే పని చేసే దళిత కులాలకు మధ్య వేతనాల్లో వ్యత్యాసం ఉంటుండగా, అక్కడ కూడా పురుషుల కన్నా స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తోంది. తక్కువ ఆదాయం వచ్చే పనుల్లో ఈ వివక్ష చాలా ఎక్కువగా ఉంటోంది. అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంఎ÷-లారుమెంట్ విభాగం దేశ వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం నిర్ధారణ అయింది. కులం ఆధారంగా, మతం ఆధారంగా ఈ వివక్ష కొనసాగుతుంది. అధిక జీతాలు పొందే ఉద్యోగాల్లో తప్ప మిగిలిన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి పనుల్లోనూ మహిళలకు పురుషుల కన్నా తక్కువ వేతనాలు అందుతు న్నాయి. బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు వేతనాల గురించి సంబంధిత యాజమాన్యాలతో బేరమాడే శక్తి ఎక్కువగా ఉందని, అందువల్లే ఉన్నతస్థాయిలో వివక్ష కనిపించడం లేదని ప్రేమ్‌జీ యూనివర్శిటీ చేసిన అధ్యయనాన్ని విశ్లేషించిన జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్స్ స్టడీస్‌లోని ఇన్ఫో స్పియర్ టీమ్ పేర్కొంది. ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం అధ్యయన నివేదిక, జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ విశ్లేషణలు 'సామాజిక గుర్తింపు భారతదేశంలో ఇంకా కీలక పాత్ర పోషిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలోనే కాదు. వేతనాల్లోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. కొన్ని రకాల పనుల్లో కొన్ని సామాజిక వర్గాలే కనిపిస్తున్నాయి. ఆ పనుల్లో కూడా స్త్రీ, పురుష వివక్ష కనిపిస్తోంది.' అని పేర్కొన్నాయి. స్వయం ఉపాధి రంగంలో అవే పనులు చేసే పురుషుల కన్నా స్త్రీలకు 40 శాతం తక్కువ సంపాదన ఉందని ఈ సర్వేలో తేలింది. క్యాజువల్ వేజ్ ఉద్యోగాల్లో 64 శాతం, సాధారణ వేతన పనుల్లో 76శాతం ఈ వ్యత్యాసం కనిపిస్తోందని ఈ సర్వేలో తేలింది. అంటే రోజువారి వేతనాల ప్రాతిపదిక పొందే ఉపాధి పనుల్లో వివక్ష అధికంగా ఉంది. ప్రతి కులంలోనూ పురుషుల కన్నా మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది. సాధారణ వేతనాల్లో ఇలా...రెగ్యులర్ వేజ్ (సాధారణ వేతనాల) విభాగంలో ఎస్సి, ఎస్టిలకు నెలకు 13,735 రూపాయలు వేతనం లభిస్తుండగా, ఇతరులకు 18,005 రూపాయలు వేతనం లభిస్తోంది. ఈ విభాగంలో హిందువులకు 17,197 రూపాయలు నెలకు సగటున లభిస్తుండగా, ముస్లింలకు 13,550 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. మొత్తంమీద పురుషులకు 17,910 రూపాయలు సగటు వేతనం లభిస్తుండగా, స్త్రీలకు 13,666 రూపాయలు దక్కుతున్నాయి. స్వయం ఉపాధి రంగంలో ...సొంతంగా ఏదోఒక పనిచేసుకుని పొట్టపోసుకునే వారి సంపాదనలోనూ అంతరాలు ఉన్నాయి. ఒకే రకమైన పనిచేస్తున్నా ఎస్సి, ఎస్టిలకు 8,271 రూపాయలు నెలకు లభిస్తుండ గా, ఇతరులు 11,539 రూపాయలు సంపాది స్తున్నారు. హిందువులకు సగటున 10,663 రూపాయలు లభిస్తుండగా, ముస్లింలకు 10,395 రూపాయలు మాత్రమే లభిస్తోంది. ఈ విభాగంలో పురుషులతో పోలిస్తే మహిళల సంపాదన చాలా తక్కువగా ఉంది. పురుషులు సగటున 12,099 రూపాయలు సంపాది స్తుండగా, మహిళలకు కేవలం 4,809 రూపాయలు మాత్రమే దక్కుతున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. చిన్న వ్యాపారులు చేసుకునే మహిళలు అధిక వివక్షకు గురికావాల్సివస్తోంది. వీరికి రుణాలు లభించడం కూడా కష్టమవుతుంది. కుల,మతాలకు అతీతంగా మహిళల పట్ల ఈ వివక్ష కొసాగుతోంది.క్యాజువల్ వేతనాల్లో ...క్యాజువల్ వేతనాల విభాగంలో ఎస్సి,ఎస్టిలకు రోజుకు సగటున 309 రూపాయల వేతనం లభిస్తుండగా, ఇతరులకు 344 రూపాయలు లభిస్తుంది. మొత్తంమీద పురుషులకు 358 రూపాయలు వేతనం వస్తుండగా. స్త్రీలకు 230 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ మహిళలు పురుషుల కన్నా కొంత వెనుకబాటుకు గురై ఉన్నారని ఈ అధ్యయనం పేర్కొంది. తరతరాలుగా సమాజంలో పేర్కొన్న భావజాలం దీనికి కారణమని నిర్ధారించింది. మూడవ, నాల్గవ దశకంలో ముస్లింల సంపాదన హిందువుల సంపాదనలో 94 శాతంగా ఉండేదని ప్రస్తుతం అది 74 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. కొన్ని పనుల్లో ముస్లింలు హిందువుల కన్నా ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ వెనుకబాటుతనం మాత్రం ముస్లింలలోనే అధికంగా ఉందని నివేదిక పేర్కొంది. హిందు, ముస్లిం కార్మికుల మధ్య పెరుగుతున్న ఈ అంతరం ఆందోళన కరంగా ఉందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వాలు ఈ వాస్తవాలను గుర్తించి ప్రభుత్వాలు చిత్త శుద్ధితో వ్యవహరించాల్సి వుంది.

# ప్రపంచ దేశాలపై మరోసారి ముడి చమురు భారం





ప్రపంచ మార్కెట్లో మరోసారి ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుత ట్రెండ్ మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ అంచనాలకు భిన్నంగా ఉంది. సౌదీ అరేబియా, రష్యా, ఇతర చమురు ఎగుమతిదేశాలు(ఒపెక్) ఉత్పత్తిని తగ్గించగా అమెరికా పెంచినప్పటికీ జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 30శాతం పైగా ధరలు పెరిగాయి. ఇది ఆందోళన కలిగిస్తోంది. నిరుడు బ్యారెల్‌ధర 110 డాలర్ల వరకు వెళ్లింది. ఇక ప్రస్తుతం ప్రామాణిక బ్రెంట్ రకం ధర 90-100 డాలర్ల మధ్య దోబూ చులాడుతోంది. గత వారం 97 డాలర్ల వరకు వెళ్లింది. ఈ ఏడాది చమురుధర వందడాలర్ల మార్క్ వద్ద స్థిరపడుతుందని అంచనా. అదే నిజమైతే అభివృద్ధి చెందుతున్న దేశాలకు కష్టమే అని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. చమురు ధరల తగ్గుదల ఎగుమతి మీద ఆధారపడిన దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్న కారణంగా అవి ఉత్పత్తిని తగ్గించి ధరలను పెంచుకోవాలని చూస్తున్నాయి. అలాగే, అమెరికా తన వ్యూహాత్మక చమురు నిల్వల విధానంలో భాగంగా చమురునిల్వలను పెంచుకుంటోంది. ప్రస్తుతం అమెరికా చమురు నిల్వలు నాలుగు దశాబ్దాల కనిష్టానికి పడిపోయాయి. తిరిగి వాటిని నింపుతున్నప్పటికీ అవి 2021నాటి స్థాయికి మాత్రమే చేరతాయనే అంచనాలు ధరలు పెరగటానికి ఒక కారణం. ఒపెక్ దేశాలు ఉత్పత్తిని తగ్గించటం

మరొక కారణమైతే చైనాలో ఆర్థిక వృద్ధి మందగించిందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ ..అక్కడే గిరాకీ ఏర్పడనుందనే అంచనాలు కూడా చమురు ధరలు పెరగటానికి దోహదం చేస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా రోజుకు పదమూడు మిలియన్ బ్యారెల్స్ చమురు ఉత్పత్తి చేస్తోంది. వచ్చే ఏడాది సగటున నెల వారీ అదే మాదిరి కొనసాగవచ్చని చెబుతున్నప్పటికీ జెపి మోర్గాన్ సంస్థ విశ్లేషకులు చమురు ధర 2026 నాటికి 150 డాలర్లకు చేరవచ్చని అంచనా వేశారు. వచ్చే ఏడాది 90 నుంచి 110 డాలర్ల మధ్య మారవచ్చు. వీరి అంచనాలను నిజం చేస్తూ.. గత వారం 93.55గా ఉన్న ధర ఉన్నట్టుండి 97 డాలర్ల వరకు వెళ్లింది. దాంతో, ఈ ఏడాది వంద డాలర్లకు మించకపోవచ్చని ఫిబ్రవరిలో వేసిన అంచనాలు తప్పుతున్నాయి. డిమాండ్- సప్లయ్ మధ్య లోటు 2025లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. 2030 నాటికి 7.1మిలియన్ల పీపాలకు పెరగవచ్చని జెపి మోర్గాన్ అంచనా. అందువలన చమురు ధరల్లో స్వల్ప ఎగుడు దిగుళ్లు తప్ప పెరిగేందుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. గత ఏడాదిన్నర కాలంగా ధరలు తగ్గిన కారణంగా తమ లాభాలకు గండిపడుతుందనే ఉద్దేశ్యంతో కడుపు నిండిన అమెరికా చమురు సంస్థలు అసలు ఉత్పత్తినే తగ్గించి వేశాయి. ఇప్పుడు పెరుగుతుం డటంతో రిగ్గుల దుమ్ము దులుపుతున్నాయి. రష్యా చమురు ఎగుమతుల నిషేధం కొనసాగుతుందనే ధైర్యం కూడా దీనికి దోహదం చేస్తోంది. కాబట్టి, అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వృద్ధి రేటు చమురు ధరలతో మరింత కుదేలు కావటం ఖాయం. ఆచరణలో అది సామాన్యుల మీద భరించలేని భారాన్ని మోపుతుంది. మనదేశంలోని 42 శాతం కుటుంబాలు ఆమేరకు ఇతర ఖర్చులు తగ్గించు కుంటాయని గతేడాది లోకల్ సర్కిల్స్ సర్వే వెల్లడించింది. ఇప్పటికే డాలరు విలువ పెరగటం, భారత్ వంటి దేశాల కరెన్సీల విలువలు పతనం కావటంతో చమురు కొనుగోలు భారమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలతో నిమిత్తం లేకుండా పెట్రోలు, డీజిలు మీద భారీ ఎత్తున సెస్‌లను పెంచి గడచిన తొమ్మిది సంవత్సరాలలో దాదాపు 30లక్షల కోట్ల రూపాయల మేరకు జనం మీద భారం మోపిన సంగతి తెలిసిందే. ఇక, ద్రవ్యోల్బణంతో పోలిస్తే నిజ వేతనాలు తగ్గి జనం జేబులకు చిల్లుపడింది. ఈ పరిస్థితిలో చమురు మీద పన్నులు తగ్గిస్తే జనానికి ఉపశమనం. కానీ, మెడీ సర్కార్ ఆ పనిచేస్తుందా?



# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

### సన్నాహాల్లో మూవీ బృందం




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

## శర్వానంద్‌తో మరోమారు

# అనుపమ జోడీ

### సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

### థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే.

## అమ్మా,నాన్నల విడాకులు

# తీవ్రంగా కలచివేసింది

### నటి శృతిహాసన్ మనోగతం

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీక్రి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీక్రి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీక్రి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను' అని చెప్పారు.

